# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 13, డిసెంబర్ 2024 16 పేజీలు


## అయ్యప్ప అనుగ్రహంతో మంథని అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో కమ్యూనిటి హాల్ నిర్మాణం

రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు



2లో...

మంథని - ప్రభాతవార్త: మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవుని అనుగ్రహంతో ఈ ప్రాంతాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేవిధంగా తనవంతుగా కృషిచేస్తానని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.



2వ పేజీలో...

## 31లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

**ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: 31లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, డి.వేణులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

2 లో..

## ఛత్తీస్‌గఢ్‌లో

# భారీ ఎన్‌కౌంటర్

జమ్మికుంట / హుజురాబాద్,ప్రభాతవార్త: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్, దంతెవాడజిల్లాలో సరిహద్దులో గల సౌత్‌అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో గురువారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ఏడుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు బస్తర్ రేంజ్ డీఐజీ సుందర్‌రాజ్ తెలిపారు.

ఏడుగురు మావోయిస్టులు మృతి

అందులో ఇద్దరు మహిళలు


మృతుల సంఖ్య పెరిగే అవకాశం



## విజ్ఞానానికి.. అక్షయపాత్రలు

# మన గ్రంథాలయాలు

**ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి**



జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాతవార్త: పూర్వం నుండి విజ్ఞానానికి అక్షయపాత్రగా విరాజిల్లుతున్న మన గ్రంథాలయాలను మరింత ఆధునికరించి, రానున్న తరాలకు అందించవల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలోని స్థానిక గ్రంథలయ ఆవరణలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆధునాతన అతిపెద్ద షెడ్‌ను నిర్మించి, బుక్స్‌ను అందించి అందరి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకులు గ్రంథాలయాలు ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ రోజుకు రెండు గంటల మొదలుకుని, ఆరు గంటల పాటు గ్రంథాలయాలకు వెళ్లి మీకు కావాల్సిన విషయ పరిజ్ఞానాన్ని అందుబాటులో ఉన్న పుస్తకాలను సేకరించుకోవాలని, అందుకోసమే హుజురాబాద్ ప్రాంతంలోని విద్యావంతుల కోసం ఈ ఆధునాతన లైబ్రరీని మరింత ఆధునీకరించి, అందుబాటులో ఉంచడానికి తన వంతుగా కృషి చేస్తున్నానని నరేందర్ రెడ్డి వెల్లడించారు.

2 లో..

## సిరిసిల్లలో పీడీఎస్

# పుష్పా2లు

ప్రభుత్వం మారిన తీరు మారని మిల్లర్లు

పట్టుకుంటే పైరవిలతో చిన్న కేసులతో బయట పడుతున్న మిల్లర్లు

ప్రత్యక్షంగా పట్టుబడ్డ కేసులు కాకుండా నీరుగారిస్తున్నారు



2 లో..

సిరిసిల్ల ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొందరు మిల్లర్లు రేషన్ బియ్యం దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు, ప్రతినిత్యం నిఘా పెట్టిన పేదల బియ్యం పక్కదారి పట్టించడంలో పుష్పా సినిమా తరహాలో అక్రమ రవాణా చేస్తున్నారు. పోలీసులు ఎన్ని ఎత్తుగడలు వేసి వలపన్ని పట్టుకున్న వీరి దందాను ఇసుమంత కూడా ఆపడం లేదు.దీనికి కారణం సులువుగా డబ్బులు సంపాదించడమే. జిల్లాలో పూర్తిగా పీడీఎస్ పుష్పాలను నియంత్రించాలంటే దందా చేస్తున్న వారిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# జిల్లాలో పిడిఎస్ పుష్పా2లు



మొదటి పేజి తురువాయి..

పోలీసులు,టాస్క్ ఫోర్స్, పౌరసరఫరాల అధికారుల సమన్వయంతో పని చేస్తే ఈ అక్రమ దందాను పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చు.జిల్లాలో రెండు,మూడు సంవత్సరాల కాలంలో కొత్తగా పదుల సంఖ్యలో రైస్ మిల్లులు కొత్తగా నిర్మాణం జరిగాయి. దీనికి కారణం గత ప్రభుత్వంలోని లోసుగులను ఆసరా చేసుకొని కొందరు డబ్బు దండిగా అర్జించినట్లు సమాచారం. ఈ బిజినెస్ లో మీరు కూడా ఆర్జించవచ్చు అంటూ కొందరిని మధ్య తరగతి జీవులకు ఆశ చూపించి వ్యాపారంలోకి దించుతున్నారు.సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన డబ్బును ఇందులో పెట్టారు.లాస్ రూపంలో పోగొట్టుకొని బాధపడుతున్నారు.కొందరు అంగుహార్బాటాలతో జీవించడం చూసి కొందరు నూతన మిల్లులకు స్వీకారం చుడుతున్నారు.జిల్లాలో ఈ అక్రమ దందాకు సూత్రధారి ఎవరు.? పిడిఎస్ అక్రమ రవాణాలో ప్రత్యక్షంగా పట్టుబడుతున్నారు.అయినా కూడా పోలీసుల పైన రాజకీయ నాయకులతో అధికారుల పైన ఒత్తిడి చేసి యధావిధిగా రైస్ మిల్లులను నడిపిస్తున్నది ఎవరు.? దొరికినా కానీ కేసును పైరవీలతో నీరుగారిచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులతో చర్చలు జరిపి కోట్ల రూపాయల విలువైన ధాన్యంను కేటాయించుకుంటున్నారు. పేదల బియ్యం పక్క దారి పట్టకుండా నడిచేదేలా.? కొత్త ప్రభుత్వం రాగానే పిడిఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఇప్పుడున్న పరిస్థితుల్లో పద్ధతిగా నడిపిస్తున్న కొన్ని మిల్లులు నష్టాల్లో నడుస్తున్నాయి.సిరిసిల్ల జిల్లా గ్రామీణ శివారు ప్రాంతలలో పాడుబడ్డ షెడ్డులను కిరాయికి తీసుకుంటున్నారు.కొందరు మిల్లర్లు సెకండ్ హ్యాండ్ మిల్లులను తీసుకువచ్చి ఫిట్టింగ్ చేస్తున్నారు.గుట్టుచప్పుడుగా రాత్రి వేళల్లో అక్రమ పిడిఎస్ బియ్యాన్ని దించుకుంటున్నారు. టాస్క్ ఫోర్స్,పోలీసుల,పౌరసరపరాల అధికారుల నిఘా పెట్టరని అనుకుంటున్నారు.జిల్లాలో ఇటీవల పట్టుబడ్డ ఒక మిల్లులో 8 ఎస్ కేల ప్రభుత్వ ధాన్యాన్ని అమ్ముకున్నట్టు మిల్లర్లు అధికారుల విచారణలో తెలిపారు.240 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేవేములవాడ అర్బన్ మండలం సంకెపెల్లి వద్ద రెండు వాహనాల్లో 70 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా ఐదు రోజుల క్రితం జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ సదన్ కుమార్,ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు.నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా చందుర్తి మండలం ఎన్గల్ శివారులో ఎస్.ఆర్.ఆర్ ఇండస్ట్రీస్ రైస్ మిల్ కు పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నట్టు చెప్పారు.మిల్లు పై దాడులు చేయగా 334 బ్యాగుల రేషన్ బియ్యం సీజ్ చేసి జిల్లా సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు.ఈ దాడుల్లో మొత్తం 240 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. కేసు అయినా ఈ మిల్లు విషయంలో కేసును నీరుగార్చే ప్రయత్నం జరుగుతున్నట్టు సమాచారం. ఫైలును జిల్లా బాసుకు అందించేందుకు తర్జనభజన పడుతున్న జిల్లా అధికారులు. సిరిసిల్లలో బియ్యం పట్టివేతసిరిసిల్లలో 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్న సిరిసిల్ల పోలీసులు.డిసెంబర్ 16 న 2024న చంద్రంపేట శివారులోని లక్ష్మి ఇండస్ట్రీస్ లో రైస్ మిల్ యజమానికి అక్రమంగా సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని అమ్ముతుండగా పోలీసులు పట్టుకొని పీడీఎస్ బియ్యం అమ్ముతున్న వ్యక్తి పైన రైస్ మిల్లర్ ఓనర్ పైన కేసు నమోదు చేశారు.జిల్లా అధికారుల సమన్వయంతోనే ఈ పీడీఎస్ అక్రమ దందాలను అరికట్టవచ్చు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలురాజన్న సిరిసిల్ల జిల్లా పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు,రవాణా చేసే ఇంతటి వారు అయినా పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అయ్యప్ప అనుగ్రహంతో మంథని అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక





మొదటి పేజి తురువాయి..

గురువారం మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి స్వామివారిని పూజించారు. ఈ సందర్భంగా దేవాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ అయ్యప ్ప స్వామి అనుగ్రహంతో మంథని పట్టణం నుండి మంచిర్యాల జిల్లాను కలిపేవిధంగా గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.125కోట్లు మంజూరు చేసిందని త్వరలో వంతెన పనులను ప్రారంభించుకుంటామని ఆయన అన్నారు. అదేవిధంగా మరో రూ.160కోట్లతో మంథనికి రింగురోడ్డు నిర్మాణం చేపట్టనున్నామని రాబోయేరోజుల్లో ఈ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి పనులు జరుగనున్నాయని ఆయన అనా ్నరు. పరిపాలన అనుమతులు వచ్చిన తరువాత తాను ప్రకటిస్తానని ముందే చెప్పనని ఆయన అన్నారు. కొంతమంది వ్యక్తులు తనపైన చేసే తప్పుడు ఆరోపణనలను పట్టించుకోనని తాను రావోయే నాలుగు సంవత్సరాలు అభివృద్ధిపైననే దృష్టి సారిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రాంగణం నుండి మంత్రి శ్రీదర్‌బాబుకు దేవాలయం అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలకటంతో పాటు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, సదానందం, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి,శశిభూషన్‌కాచే, దేవాలయం కమిటి సభ్యులు నూకల శంకర్, కొమురవెల్లి విజయ్‌కుమార్, రామారావు, ఐలయ్య, ఎంఎన్ రెడ్డి, అయ్యప్ప భక్తులు యెల్లంకి వంశీ, జగదీశ్, ఒడ్నాల సహేందర్, జక్కుల చంద్రశేఖర్, సింగారపు కిష్టయ్య, గుండా రాజు, తోట రాజలింగు, పోలు శివతో పాటు పలువురు పాల్గొన్నారు.

# 31లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్ర స్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇండ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



## విజ్ఞానానికి.. అక్షయపాత్రలు మన గ్రంథాలయాలు



మొదటి పేజి తురువాయి..

ఈ సందర్బంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకులు గ్రంథాలయాలు ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ రోజుకు రెండు గంటల మొదలుకుని, ఆరు గంటల పాటు గ్రంథాలయాలకు వెళ్లి మీకు కావాల్సిన విషయ పరిజ్ఞానాన్ని అందుబాటులో ఉన్న పుస్తకాలను సేకరించుకోవాలని, అందుకోసమే హుజురాబాద్ ప్రాంతంలోని విద్యావంతుల కోసం ఈ ఆధునాతన లైబ్రరీని మరింత ఆధునీకరించి, అందుబాటులో ఉంచడానికి తన వంతుగా కృషిచేస్తున్నానని నరేందర్ రెడ్డి వెల్లడించారు. గత 35సంవత్సరాలుగా సబ్బండ వర్గాల ప్రజల అండదండలతో, ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను నడిపిస్తూ, తన వంతుగా విద్యారంగానికి సేవనందిస్తున్నట్లు నరేందర్ రెడ్డి అన్నారు. మేధావులు, విద్యావంతులు, రాజకీయ పరిశీలకులు విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచనల మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకుని, వారికి ఉపాది కల్పనే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టానని, రేపు రానున్న కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ బిడ్డగా, మీ అభ్యర్థిగా నిలుస్తున్నానని, మీరంత మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని, నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో పట్టభద్రులను, నిరుద్యోగులను, ఉపాధ్యాయులను, కలిసి రేపు రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని అందరిని కోరినట్లు నరేందర్ రెడ్డి వివరించారు. గత రెండు మాసాలుగా అన్ని వర్గాల నుండి సంపూర్ణగా, సానుకూలంగా స్పందన లభిస్తున్నదని, తన శ్రేయోభిలాషులు, తన అనుచరులు గ్రూపులుగా విడిపోయి, నాలుగు జిల్లాల పరిధిలో ప్రచారాన్ని ముమ్మరం చేసారని నరేందర్ రెడ్డి అన్నారు.

**నరేందర్ రెడ్డి వైపు పట్టభద్రుల చూపు..** ప్రస్తుత ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి పదవికాలం 2025 మార్చి 29తో ముగుస్తుందని, అంతకు ముందుగానే ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని, ఈ ఎన్నికల బరిలో నిరుద్యోగ యువతి, యువకులు, పట్టభద్రుల సూచనల మేరకు ఎన్నికల బరిలో ఉన్నానని, పట్టభద్రుల చూపు తనపై ఉండడంతో, తన గెలుపు నిరుద్యోగ యువత, పట్టభద్రుల కోసం మరింత ఉపయోగపడగలదన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నాయన్నారు. తెలంగాణ విద్యారంగంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను స్థాపించి, ఆల్ఫోర్స్ విద్యారంగంలో ఆధునాతన మార్పులు తీసుకువచ్చి, చక్కటి క్రమశిక్షణ అంతకు మించిన విలువలతో కూడిన విద ్యను లక్షలాది మందికి అందిస్తూ, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్‌ని గ్రాడ్యువేట్ ఎన్నికల్లో దక్కించుకున్నానని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని పట్టభద్రుల చూపు నరేందర్ రెడ్డిపై ఉన్నందుకు ఆయన ధన్యావాదాలు తెలిపారు.

**నిరుద్యోగులకు అండగా ఉండేందుకు ఎన్నికల బరిలో నిలిచా..** ఆస్తులు, అంతస్థులు సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రావడం లేదని, రాష్ట్రంలో నిరుద్యోగ యువతి యువకులకు అండగా నిలవడానికి పనిచేసే సేవకుడిగా మరింత పనిచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని నరేందర్ అన్నారు. గత 35 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించానని, ఎమ్మెల్సీగా గెలిస్తే, వచ్చే డబ్బులను పట్టభద్రుల అభివృద్ధికి, నిరుద్యోగ యువత సంక్షేమం కోసం, నిధి ఏర్పాటు చేసి, వారికి అన్ని విధాల తోడ్పతునానని ఆల్ఫోర్స్ నరేంద్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రజా సంఘాల వేదిక నాయకుడు టిపిసిసి ఎస్సి, ఎస్టి అట్రిసిటి డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, నాయకులు వేల్పుల ప్రభాకర్, పంజాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ కనకలక్ష్మిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజి తురువాయి..

అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయారన్న పక్కా సమాచారంతో నారాయణపూర్, దంతెవాడ,సుక్మా,బీజాపూర్ జిల్లాల డీఆర్‌జీ,ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ ఉమ్మడి బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందగా ... అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు.మావోయిస్టులకు సంబంధించిన ఆయుధాలు,ఇతర వస్తువులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మరింత మంది మావోయిస్టులు చనిపోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ఏడాది బస్తార్ డివిజన్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటి వరకు 217 మంది మావోయిస్టులు మృతి చెందారని డీఐజీ సుదర్‌రాజ్ తెలిపారు.

# దాటవేత ధోరణి అవలంబిస్తున్న మోడీ సర్కారు

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




అదానిపై అమెరికా చేసిన ఆరోపణలకు ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని, కనీసం ఈ విషయంపై పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు చర్చకు పట్టుబట్టిన బిజెపి ప్రభుత్వం దాట వేసే ధోరణి అవలంబిస్తుందని, ఈ వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఐ కౌన్సెల సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి హాజరై మాట్లాడారు. అదానికి, బిజెపి ప్రభుత్వానికి మధ్య ఉన్న ఒప్పందాలను ప్రధాని మోడీ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని ప్రకటించారని, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు వచ్చేటట్లు కార్యకరణ రూపొందించి నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు. ఈ నెల 26 ఒనుంచి రాష్ట్రంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలను జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండలాల్లో, ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ దేశంలో ఎన్డీఎ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మధ్య తరగతి ప్రజలు, కార్మికులు, కర్షకులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సమష్టిగా పోరాడి ప్రభుత్వం మెడలు వంచైనా తమ హక్కులు సాధించుకోవాలని, దానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ అనేక ఉద్యమాలకు నిలయంగా సిపిఐ పార్టీ ముందుంటుందని, ప్రభుత్వాలు మారిన బడుగు, బలహీన వర్గాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోషిక మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతం గోవర్ధన్, రామగుండం నగర కార్యదర్శి కె.కనకరాజ్, కౌన్సెల్ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, ఓదెమ్మ, పెద్దపల్లి పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ కుమార్, మండలాల కార్యదర్శులు, ఎఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు మానస్ కుమార్, సూర్య, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రీతం, విద్యార్థి సంఘం నాయకులు 80 మంది శాఖ కార్యదర్శులున్నారు.

# నేరాలు-దారుణాలు

## మ్యాడంపల్లిలో అర్ధరాత్రి వ్యక్తి సజీవ దహనం

మల్యాల, ప్రభాత వార్త :

ఇంట్లో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉన్న వ్యక్తి సజీవ దహనం అయిన విషాద సంఘటన మల్యాల మండలం మ్యా డం పల్లి లో చోటుచేసుకుంది, పోలీసులు, స్థానికుల కథనం మేరకు, మండలంలోని మ్యా డం పల్లి కి చెందిన గా తం తిరుపతి (42) ట్రాక్టర్ డ్రైవర్ గా కొనసాగుతున్నాడు, ఇతని భార్య కొడి మ్యాల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుండగా, ఇద్దరు పిల్లలతో కరీంనగర్లో ఉంటున్నారు, కాగా తిరుపతి గ్రామంలో ట్రాక్టర్ తో వ్యవసాయ పనులు మొదలు కావడంతో ఉన్న తన పాత పెంకుటిల్లులో ఉంటున్నాడు, ఇదివరకే సగం కూలిపోయిన ఇంటి లో ఒక భాగంలో పై కప్పు కూలి పో కుండా తాత్కాలిక ్గ గా కర్రలతో మరమ్మతు చేసుకున్నాడు , బుధవారం తిరుపతి ఇంట్లో నిద్రపోగా అర్ధరాత్రి మంటలు చేలరేగడం స్థానికులు గమనించి పోలీసులకు ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించారు.

అప్పటికే ఇల్లు పైకప్పు కూడా కూలిపోయి షా ర్ట్ సర్క్యూట్ మంటల్లో తిరుపతి సజీవ దహనమయ్యాడు, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి సజీవ దహనమైన తిరుపతిని గుర్తించి పోస్టుమార్టంకు తరలించారు, సంఘటన స్థలానికి మల్యాల సీఐ నీలం రవి చేరుకొని విచారణ జరిపి కేసు నమోదు చేశారు,

## వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో.... చిగురుమామిడి మండల జర్నలిస్టుల చేరిక

**-తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల ప్రెస్ క్లబ్ (రిజిష్టర్ నెంబర్ 347/2024) జర్నలిస్టులు గురువారం రోజున కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్ సమక్షంలో డబ్ల్యూజేఐ యూనియన్‌లో చేరి సభ్యత్వం తీసుకున్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరిన చిగురుమామిడి మండల జర్నలిస్ట్‌లను తాడూరి కరుణాకర్ అభినందించారు. ఈ నందర్భంగా మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో నానాటికి విలువలు దిగజారి పోతుండడం పట్ల బీఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి విలువల పెంపుదల కోసం నవతరం పాత్రికేయులు కృషి చేయాల్సి అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డబ్ల్యూజేఐ యూనియన్‌లో నూతనంగా చేరిన సభ్యులకు స్వాగతం పలుకుతూ విలేకరులు కేవలం వార్త సేకరణకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం కావాలని, జర్నలిజం రంగంలోకి కొత్తగా వస్తున్న వారికి వృత్తి శిక్షణతో బాటు యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, నేత్ర, రక్త దాన, నిర్ధారణ పరీక్షల శిభిరాలు నిర్వహించబోతున్నట్లు కరుణాకర్ తెలిపారు. నూతన సంవత్సరంలో డబ్ల్యూజేఐ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసమే నిరంతరం పనిచేసే నాయకత్వం వెంట జిల్లాలోని జర్నలిస్టులు అందరు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా జర్నలిస్టులకు నిరంతరం తాము అండగా ఉంటామని, వారి సమస్యలపై రాజీలేని పోరాటాలు సాగిస్తామని, వారి కష్ట సుఖాల్లో భాగస్వాములు అవుతామని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో నూతనంగా చిగురుమామిడి మండల ప్రెస్ క్లబ్ నుండి చేరి సభ్యత్వం తీసుకున్న వారిలో కొంకట బాలయ్య, చిట్టంపల్లి శ్రీనివాస్, రాకం కరుణాకర్, పత్తెం రమేష్, ఎనగంధుల రవీందర్, మారుపాక రమేష్. గుడికందుల దేవదాస్, బోయిని సంపత్, బొల్లబత్తిని మహేష్, ముంజ శ్రీకాంత్, పిట్టల తిరుపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ జిల్లా నాయకులు టి సత్యనారాయణ, తారం జన్నాథరెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ, డీఎస్‌ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 17న ఇందిరా పార్క్ వద్ద ధర్మాగ్రహ దీక్ష

**- తపస్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి**

**- ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెండింగ్‌లో ఉన్న 4 డిఎలు, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తపస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17న ధర్మాగ్రహ దీక్షను చేపట్టడం జరుగుతుందని తపస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి తెలిపారు. దీక్షకు పెద్దపల్లి జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ధర్మాగ్రహ దీక్షకు సంబంధించిన పోస్టర్లను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌సి ఆవరణలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వంలో అయిన మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెండింగ్ బిల్లుల సమస్యలన్ని పరిష్కారమవుతాయని ఆశించామని, కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన ఉపాధ్యాయుల సమస్యల పరిస్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యమ కార్యాచరణ శ్రీకారం చుట్టామని, దశల వారిగా పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన, మండల స్థాయిలో తహశీల్దార్‌లకు వినతి, జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించామని అన్నారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ ధర్మాగ్రహ దీక్ష చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎలగం కనకయ్య, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సతీస్ బాబు, జిల్లా సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా మహిళా ప్రముఖ్ సుమిత్ర, జిల్లా కార్యదర్శి ఐలయ్య, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనిల్ ప్రసాద్, వీరస్వామి, గణేష్, రాజేందర్, సంతోష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రజిత, లక్ష్మి, స్రవంతి, శ్రీలత, రజిత, మల్లికార్జున్, నర్సింగం, శ్రీధర్ రెడ్డి, జితేందర్ తదితరులున్నారు.

## రేవెల్లి లో గుడుంబా ను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

చొప్పదండి ప్రభాతవార్త :

మండల పరిధిలోని రేవెళ్ల గ్రామంలో గుడుంబాను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్‌ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ ఆధ్వర్యంలో రేవెళ్ల గ్రామంలో దాడులు నిర్వహించగా కుంటాల అంజయ్య వద్ద రెండు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడుంబా ను ఎవరు అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు గుడుంబాను తయారుచేసిన వారిపైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుళ్ల అనిల్ కుమార్ స్వప్న పలువు సిబ్బంది పాల్గొన్నారు

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోనూ బీట్ బజార్ ప్రాంతం లో బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనం స్కూటీ నీ ఢీకొట్టడంతో స్కూటీ పైన వెళుతున్న వ్యక్తి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చూస్నుట్లు పోలీ సులు తెలిపారు.

## పాన్ మసాలా విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

కమలాపూర్, ప్రభాత వార్త:

విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం కమలాపూర్ గ్రామానికి చెందిన వెల్ది శ్రీనివాస్, సిరుప శ్రీనివాస్, జక్కు సంపత్ తమ దుకాణాల్లో ప్రభుత్వం నిషేధించిన గుట్కా, పాన్ మసాలా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. తనిఖీల్లో వారి వద్ద నుంచి 6,200 రూపాయల విలువైన అక్రమ గుట్కా పాన్ మసాలాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుట్కా, పాన్ మసాలా విక్రయాలపై నిషేధం ఉల్లంఘించినందుకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్న సింగరేణి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యమని నినాదం చెప్పే సింగరేణి అందరితో సమానంగా కాకుండా కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షతను ప్రదర్శిస్తుందని సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం గోదావరిఖని సిఐటియు కార్యాలయంలోని శ్రామిక్ భవన్‌లో దూలం శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను బానిసలుగా, రెండవ తరగతి పౌరులుగా చూస్తూ అడుగడుగునా వివక్షతను ప్రదర్శిస్తుందని ఆరోపించారు. చట్టాలను, చట్టబద్ధ సౌకర్యాలను సైతం అమలు చేయకుండా కాంట్రాక్టు కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి తన వివక్ష పూరితమైన నిర్లక్ష్యాన్ని విడనాడి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను ఈ నెల 23లోపు పరిష్కరించేందుకు చర్యలు జరపాలని, లేకపోతే 23న సింగరేణి వ్యాప్తంగా నల్లబ్యాడ్జీలు, నల్ల జెండాలతో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎ.ముత్యం రావు, నాయకులు ఉల్లి మొగిలి, ఎ.భూమయ్య, సిహెచ్.లక్ష్మినారాయణ, రామన్న, సమ్మయ్య, అరవింద్, ఎ.రవి, రాజు, లక్ష్మణ్, రాజన్న తదితరులున్నారు.



# సంక్షేమానికి కేరాఫ్‌గా కాంగ్రెస్ ప్రజా పాలన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



సంక్షేమానికి, అభివృద్ధికి కేరాఫ్ గా కాంగ్రెస్ ప్రజాపాలన నిలుస్తుందని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణ కొరకు భూమిపూజ, మండలానికి సంబంధించి రూ. 88 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ అందజేశారు. గ్రామానికి పద్మశాలి కమ్యూనిటీ హాలు కొరకు 2 లక్షలు, హైమాస్ట్ లైట్ కొరకు ఒకటిన్నర లక్షల రూపాయలు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు.. ఈ సందర్భంగా ధర్మారంలో ఏర్పాటు చేసిన సభలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల మండలానికి సంబంధించి పలు గ్రామాల అభివృద్ధి పనులకు సంబంధించి రూ.88 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశామని, గృహలక్ష్మి పథకం ద్వారా జీరో కరెంట్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నారని, ప్రతి మహిళా మహాలక్ష్మి పథకం ద్వారా చాలా సంతోషంగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, పేద ప్రజలకు ఎంతో డబ్బు ఆదా అవుతుందన్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచాయని, కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే అందుకొని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ అనేది పేదలకు సంజీవని వంటిది అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనన్నారు. సన్న వడ్లకు రూపాయలు 500 బోనస్ ప్రకటించి వ్యవసాయాన్ని పండుగల చేశాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, గల్ఫ్ దేశాలలో మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల నష్ట పరిహారం కింద అందిస్తున్నారన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రథసారథి సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి వర్గం అన్ని వర్గాల సంక్షేమం, మరియు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా ఉంచడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశిధర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూడ బాపురెడ్డి, పల్లపు రాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ నసీర్, మండల బిసి సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సరికెల్లా నరేష్, కోరుట్ల మండలంలోని పలు గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, మరి పెల్లి జనార్ధన్, ఆర్మూర్ గంగాధర్, శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, ఆవు నూరి కాశిరెడ్డి, సాగర్, రసూల్, మహేష్, తొట్ల మహేష్, పల్లపు అశోక్, అదీబ్, పొట్ట ఉపేందర్, సందరగిరి శివ, బింగి సారం శివప్రసాద్, వేల్పుల రణధీర్, రాజశేఖర్, చంద్రమోళి, గంగాధర్, బక్కన్న, సాగర్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

**-సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**కోరుట్ల, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే ది కమ్యూనిస్టులేనని, సమ సమాజ స్థాపన నిర్మాణానికి మార్క్సిజమే దిక్సూచి అని సిపిఐ ది నూరేళ్ల చరిత్ర కలిగిన పార్టీ అని సిపిఐ జాతి అనేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలో సిపిఐ జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం గురువారం రోజున ఎన్నం రాధా గారి అధ్యక్షతన జరిగగా, కార్యాలయ ఆవరణలో సిపిఐ జెండాను ఎగురవేసి అమరులైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్క బాల మల్లేష్, ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 న ఆవిర్భావించిన సిపిఐ భారతదేశం స్వాతంత్రం పోరాటంలో పాల్గొనిందని సిపిఐ నేతల పైన ఎన్నో కుట్రలకేసులు పెట్టిన చిత్రాహితలకు గురిచేసిన ఎందరినో జైల్లో పెట్టిన స్వతంత్రం సిద్ధించే వరకు ప్రజలను చైతన్యం చేసిన పోరాట చరిత్రభారత కమ్యూనిస్టు పార్టీ దే అని అన్నారు. ఈనెల 26న సిపిఐ శత జయంతి ఉత్సవాలు జరపాలని పార్టీ కార్యకర్త తమ పార్టీ సభ్యత్వం పునరుద్ధించాలని నూతన సభ్యత్వం చేర్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలలో విఫలం అయినారని, ప్రధానంగా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని రైతు భరోసా చెల్లించాలని, నూతనంగా రేషన్ కార్డులు ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్లు కట్టాలని, పెన్షన్ పెంపు మాటను నిలబెట్టుకోవాలని, కౌలు



రైతులనువ్యవసాయ కూలీలను ఆదుకోవాలని తదితర డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నేతలు వెన్న సురేష్, చెన్న విశ్వనాథం, ఏఐటీయుసీ జిల్లా నేతలు సుతారి రాములు, ఎండి ముక్రం, మన గూరి హనుమంతు, కొక్కుల శాంత , భూమేశ్వర్, ఎద్దండి భూమయ్య, ఎండి ఉస్మాన్, దేవదాస్, కిరణ్, రాంబాబు, వెన్న మహేష్, సమీర్, దశరథం, భూమా రెడ్డి, అనంతరాజం, సాంబార్ మహేష్, రాజన్న పాల్గొన్నారు

## శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రహరి గోడ నిర్మాణానికి ఆర్థిక సాయం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ అయ్యప్ప గుట్ట ప్రాంతంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి పలువురు ఆర్థిక సాయం అందజేశారు. సుమారు రూ.60 లక్షల వ్యయంతో చేపడుతున్న ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణానికీ కోరుట్ల రైల్వే వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ. 21వేల 116, కోరుట్ల వాస్తవ్యులు స్వర్గీయ బండారి గంగరాజంలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు బండారి శ్రీనివాస్ లావణ్య దంపతులు రూ. 21వేల 116 సమర్పించారు. ఆలయ అభివృద్ధి పనులు సహకరించిన వారిని ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ గురు స్వామి, కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.



## పలువురికి ప్రొసిడింగుల అందజేత

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని ఐలాపూర్ గ్రామంలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఆదర్శ యూత్ వారికి బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ నిధుల ద్వారా నూతన బోర్లు మంజూరు చేయించి ప్రొసీడింగ్స్ పత్రాలను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట సంజయ్ కుమార్ అందజేశారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో నూతన వెంకటేశ్వర రైస్ మిల్లును ప్రారంభించి, అయ్యప్ప స్వామి వారి పడిపూజలో పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



కోరుట్ల వార్త

## పాత్రికేయులపై దాడికి నిరసనగా ధర్నా

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



హైదరాబాదులో రిపోర్టర్ల పై సినీ హీరో మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రిపోర్టర్లు, అయ్యప్ప దీక్ష పరులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు, నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే పాత్రికేయులపై దాడి చేయడం హేయమైన చర్యలు అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన మోహన్ బాబు పై చట్టరీత్య చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు ముక్కెర చంద్రశేఖర్ , సలీం ఫారుకి, మల్లికార్జున్, దొమ్మటి అంజు గౌడ్, బలిజ రాజారెడ్డి సాజిద్, నాయకులు అన్నం అనిల్, నయీమ్, రుద్ర శ్రీనివాస్, ఇందూరి సత్యం నాతో పాటు పలువురు నాయకులు పాత్రికేయులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత కోరుట్ల జట్టు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణములోని గత కొన్ని రోజుల నుండి ఎఫ్ టి డి సేషన్ 4 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నీలో 36 జట్లు పాల్గొనగా ఫైనల్ కు ఎం స్టార్ కోరుట్ల వర్సెస్ మెటుపల్లి తలపడగా ఎంస్టార్ జట్టు విజయం సాధించింది. విన్నర్ కి కప్ పాటు రూ.22వేల 222, రన్నరప్ కు కప్ తో రూ.11వేల 111 రూపాయలు ప్రైజ్ మనీని పీఈటీలు గంగాధర్, లక్మినారాయణ, కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఎ బారి, ఆర్గనైజర్స్ ప్రవీణ్, సూర్యలు అందజేశారు. ఇప్పటివరకు లీ ఎంస్టార్ జట్టు 42 కప్పులు సాధించిందని ఎంస్టార్ కెప్టన్ అబ్దుల్ మోయిజ్ తెలిపారు.

## ఘనంగా గుంటి పెరుమాండ్లు కళ్యాణం

**కోరుట్ల టౌన్, ప్రభాత వార్త :**



పట్టణానికి సమీపంలోని తాళ్ల చెరువు కట్ట క్రింద వెలసిన అతి పురాతన గుంటి పెరుమాండ్లు దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు చింత సునీల్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా స్వామి కళ్యాణ ఉత్సవాన్ని నిర్వహించారు. ఉదయం పుణ్యాహ వాచానం గణపతి, గౌరీ పూజ, మూల విరాట్టుకు ఫల పంచామృత అభిషేకాదులు అనంతరం ఉత్సవ మూర్థులకు కళ్యాణం జరిపారు. ఈ కార్యక్రమం లో అర్చకులు ఫణింద్ర శర్మ, అరుణ్ శర్మ, పితాంబర్ స్వామి, ప్రసాద్ స్వామి, బాలాజీ రావు, శంకర్, శ్రీధర్, మహేష్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు జారీ చేయాలి

**దరఖాస్తు దారులకు ఆలస్యం చేయకుండా సేవలందించాలి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి అర్డిఒలతో ఎమ్మార్వోలతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం రోజున



జిల్లాలోని ఆర్డీవోలు, ఎమ్మార్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండల వారీగా భూ సమస్యలు రిజిస్ట్రేషన్స్, ధరణి సమస్యలపై వివరాలను అడిగి తెలుసు కున్నారు. మండల తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే అన్ని రకాల దరఖాస్తులను ఎప్పటికప్పుడు జారీ చేయాలని జాప్యం లేకుండా అన్ని రకాల సేవలను అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో,జగిత్యాల కోరుట్ల మెట్ పెల్లి, ఆర్డీవోలు, మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఏవో హన్మంతు రావ్ , అన్ని మండల తసీల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



## జగిత్యాల రూరల్ మండల స్థాయి ఆటలు పోటీలలో సీఎం కప్ టోర్నమెంట్

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం నిర్వహి స్తున్నటువంటి చీఫ్ మినిస్టర్ (సిఎం) కప్ టోర్నమెంట్ జగి త్యాల రూరల్ మండల స్థాయి లో శ్రీ స్వామి వివేకానంద స్టేడియం జగిత్యాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో ఎన్. రమాదేవి ఆధ్వ ర్యంలో ఘనంగా జరిగాయి., మూడు రోజుల పాటు జరుగు ఈ క్రీడలు గురువారం జరిగినటువంటి బాలుర మరియు యువజనుల క్రీడలలో జగిత్యాల రూరల్ మండలానికి సంబంధించిన విజేతలు ఖో ఖో ప్రథమ బహుమతి వడ్డెర కాలనీ, ద్వితీయ బహుమతి కల్లెద, కబడ్డీ ప్రథమ బహుమతి పోరండ్ల, ద్వితీయ బహుమతి అంతర్గాం, వాలీబాల్ ప్రథమ బహుమతి పొలాస ద్వితీయ బహుమతి లక్ష్మీపూర్ శిదీ లు కోటేశ్వరరావు, అజయ్ బాబు, మల్లీశ్వరి, జమున వెంకటలక్ష్మి, హారిక, పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాసా కిట్లను పంపిణీ చేసి న ట్రాఫిక్ ఎస్ఐ మలేష్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త డిసెంబర్ 12 :



జగిత్యాల పట్టణం క్రిష్ణానగర్ లోని చైతన్య హైస్కూల్ కి చెందిన 20 మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం అమెరికా నాసా వారి చే నిర్వహించే స్పేస్ లో "ఎలా జీవించడం" అనే ప్రాజెక్టు రూపకల్ప నగావేయనున్నారు. ఈ సందర్భం జగిత్యా లపట్టణ ట్రాఫిక్ పోలీస్ ఎస్ ఐ మల్లేష్ హాజరై నాసా కిట్లను విద్యార్థులకు పంపిణీ చేసి భవిష్యత్ లో నూతన ఆవిష్కరణలను కనుక్కోవాలని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ.ఓ. ఎం. రాజు కో ఆర్డినేటర్లు జయరాజ్ నాగరాజు, పాఠశా లప్రిన్సిపాల్ సచిన్ డీన్ బి.శ్రీనివాస్, ఐపిఎల్ ఇంచార్జి కిరణ్, నాసా, ఇంచార్జ సంజీవ్ ఉపాధ్యాయులు తదిదరులు పాల్గొన్నారు.

## ధన సహాయం అందించిన శ్రీ పార్వతీ పరమేశ్వర సేవా సమితి సభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం గురువారం రోజున శివాంజనేయ కళ్యాణ మండపంలో శ్రీ పార్వతీ పరమేశ్వర సేవా సమితి సభ్యులు జగిత్యాల కు చెందిన ఆర్థికంగా ఇబ్బందితో ఉన్న కుటుంబానికి చెందిన పేరాల గంగాధర్ రాధ కుమార్తె నిఖిత వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఇది సేవా సమితి తరపున 44వ సహాయమని తెలిపారు ధన సహాయం తీసుకున్నవారు పార్వతి పరమేశ్వర సేవా సమితి సభ్యులు అందరికీ పార్వతి పరమేశ్వర ఆంజనేయ స్వామి సహస్ర లింగేశ్వర స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం అని సేవా సమితి సభ్యులు తెలిపారు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అనర్హుల ఓట్లు తొలగించాలని ఆర్డీవోకు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కరీంనగర్ నియోజి కవర్గ ఉపాధ్యాయుల ఎమ్మె ల్సీ ఎన్నికలలో ఓటరు లిస్టులో అనర్హులను తొలగించాలని జగిత్యాల ఆర్డీఓ కు ప్రాతినిధ్యం చేసిన పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు బోయినపల్లి ఆనందరావు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా అర్హులైన ఉపాధ్యాయులు ఓటురుగా నమోదు చేసుకొని యున్నారు. కానీ ఇందులో అర్హత లేకున్నా కొంతమంది ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు ఫామ్19 సమర్పించి ఉన్నారు.కావున అర్హత లేని ప్రైవేట్ ఉపాధ్యాయుల ఫామ్ 19 లను క్షుణ్ణంగాపరిశీలించి వారిని ఓటరు లిస్టులో నమోదు చేయకుండా చూడాలని ఈ సందర్భంగా పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన ఆర్ డి ఓ కు ప్రాతినిధ్యం చేసిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి.

## తెలంగాణ ఉద్యమకారుడు మృతి

జగిత్యాలటౌన్ ప్రభాత వార్త డిసెంబర్ 12:



జగిత్యాల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చేని నగేష్ (61) గురువారం ఉదయం మృతి చెందారు. చేని నగేష్ మలి దశ తెలంగాణ ఉద్యమ జేఏసీలో క్రియాశీల పాత్ర పోషించారు. జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ కు చెందిన చేని నగేష్ రేషన్ డీలర్ గా కొనసాగుతున్నారు. గతంలో తెలుగుదేశం పట్టణ కార్యవర్గంలో పలు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం పూసల సంఘానికి గౌరవ అధ్యక్షునిగా కొనసాగుతుండగా, ఆ సంఘం రాష్ట్ర కమిటీలో ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. నగేష్ స్థానికంగా సుపరిచితుడు కావడంతో ఆయన ఆకస్మిక మృతి పట్ల పట్టణానికి చెందిన రాజకీయ ప్రముఖులు, మేధావులు, విద్యావంతులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం వెలిబుచ్చారు.

## చైతన్య టెక్నో పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం లోని క్రిష్ణానగర్ లోగ లచైతన్య టెక్నో పాఠశాలలో గత సంవ త్సరం 2023-24 సంవత్సరం లో 10 జీపిఎ ను 16 మంది విద్యార్థుల సాధిం చారు. ఈ సందర్భంగా వారి తల్లి తండ్రులను ఉపా ధ్యాయులను ఘనం గా సన్మానిం చారు. ముఖ్య అతి థులుగా విచ్చేసిన ఎజిఎం రాజు స్టేట్ ఎక్జిక్యూటివ్ కో ఆర్డినేటర్ జయరాజు , నాగరాజు లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితం లో ఉపాధ్యాయుల పా త్రఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపాల్స్ సచిన్. డీన్ బశ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకులు ఎల్ కార్తికేయ జన్మదిన సందర్భంగా వాల్మీకి ఆవాసంలో అన్నదానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



శాసనమండలి సభ్యులు ఎల్ రమణ కుమారుడు కార్తికేయ జన్మదినం సందర్భంగా వాల్మీకి ఆవాసంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆశ్రయము కల్పించి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవా సంలో తన వంతు చేయూతను అందించాలనే ఉద్దేశంతో తన జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు తన వంతు సహకారం ఉంటుందని కార్తికేయ తెలిపారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఎల్.కార్తికేయ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన దావ వసంత

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ పోలస గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రెంటం సత్తన్న వెన్నుపూస సర్జరీ కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ వారి వెంట మండల మాజీ కో ఆప్షన్ జావిద్ పాక్స్ డైరెక్టర్ పోచమల్లు మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి,సులోచన తదితరులు ఉన్నారు

## ప్రజా ప్రతినిధులతో సమావేశం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ భాగంగా మండల పరిషత్ అభివృద్ది అధికారి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రాజకీయ పార్టీల మండల స్థాయి నాయ కులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండ ల పరిధిలో 23 గ్రామపంచాయతీలలో గల 216 పోలింగ్ స్టేషన్ల యొక్క వివరములను తెలియజేశారు . ఏమైనా అభ్యంతరాలు ఉంటే శుక్రవారం రోజున ఫిర్యాదులను పరిశీ లించి ఈనెల 16న జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని 17న తుది జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ సమావే శంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెట్ల కిషన్, శ్రీరామ్ అంజ య్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోకమల్లారెడ్డి , బిఆర్ఎస్ నాయ కులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి సిపిఐ మండల అధ్యక్షులు ఐరుగురాల భూమేశ్వర్ , బిజెపి పార్టీ నాయకులు కొత్తూరు బాబు , బి ఎస్ పి పార్టీ మండల నాయకులు నలువాల గంగాధర్ , కొత్తూరు శంకర్ పాల్గొన్నారు

# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం**

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో కోరుట్ల నియోజక వర్గంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మెట్ పల్లి పట్టణంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, కోర్టు సమీపంలోని మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, రెండు కబ్రాస్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 4 లక్షలు చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. శాంతినగర్ లోని బుడిగజంగం కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, ఆర్డీవో కార్యాలయం సమీపంలో టీచర్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, పట్టణంలోని ఏడో వార్డు పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, మోచి సంఘం, సిక్కుల కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు రూ. 2 లక్షలు చొప్పున, మాల సంఘం, మాదిగ సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు రూ. 3 లక్షల చొప్పున, రేగుంట కెనాల్ వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు రూ. 2 లక్షలు, పట్టణంలోని దుబ్బవాడలో రెండు డ్రైనేజీ నిర్మాణ అభివృద్ధి పనులకు రూ. 3 లక్షల చొప్పున, ఆరపేటలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, ఆరపేటలోని శివాలయం వద్ద కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 3 లక్షలు, జిల్లా పరిషత్ హై స్కూల్లో బాత్రూం నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు, టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. మరింత అభివృద్ధికి ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ యామ రాజయ్య, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, పన్నాల మాధవరెడ్డి, ఎర్రోళ్ల హన్మాండ్లు, ముఖీం బత్తుల భరత్ షేక్ మహ్మద్ పొన్నాల ఎల్లేష్ నాయిని సురేష్ ఆడేపు రమణ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణ ప్రాంతాలను సందర్శించిన జువ్వాడి

మెట్ పల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా..వంతెన నిర్మాణ ప్రతిపాదిత ప్రాంతాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. మండలంలోని కొండ్రికర్ల, కోనరావుపేట గ్రామాల మధ్యనున్న వాగుపై వంతెన నిర్మాణానికి గత శాసనసభ ఎన్నికల కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు హామీ ఇవ్వగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వంతెన నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిందని అన్నారు. కాగా సంబంధిత అధికారులతో కృష్ణారావు కొండ్రికర్ల గ్రామంలోని నాయకులు ,ప్రజలతో కలిసి వంతెన నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి,వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. అలాగే చౌలమద్ది గ్రామంలో నిర్మాణంలో ఉన్న వంతెన పనులను కూడా జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, మాజీ సర్పంచ్ పుల్ల కిష్ట గౌడ్, లింగారెడ్డి ,మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, రమేష్ రెడ్డి, దేవానందం, బెజ్జారపు భూమాచారి తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఎం కప్ మండల స్థాయి పోటీలు ఎన్టీపీసీ జ్యోతినగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం జరిగాయి. ప్రధానోపాధ్యాయులు గొర్రె జయ రాజు పోటీలను ప్రారంభిం చారు. ఓపెన్ క్యాటగిరిలో కబడ్డీ, కోకో పోటీలను నిర్వహించారు. అండర్ 18 విభాగంలో వాలీ బాల్ పోటీలను చేపట్టారు. పురుషులు విభాగం కబడ్డీలో తిలక్నార్ టీం ఒదటి స్థానం, శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల రెండవ స్థానం సాధించింది. కోకోలో గోదావరిఖని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మొదటి స్థానం, రామగుండం ఎంజెపి రెండవ స్థానంలో నిలిచింది. మహిళా విభాగంలో కబడ్డీ పోటీల్లో ఎంజెపి రామగుండం మొదటి స్థానం, జడ్పిహెచ్ఎస్ రామగుండం రెండవ స్తానం, కోకోలో ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్ మొదటి స్థానం, గోదావరిఖని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రెండవ స్థానంలో నిలిచింది. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు గొర్రె జయరాజు బహుమతులు ప్రదానం చేశారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార్ 2024 అవార్డు

మెట్‌పల్లిఅర్బన్ ప్రభాతవార్త



డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం (93) జయంతిని పురస్కరించుకొని హైదరాబాదు లోని ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార్ 2024 అవార్డును ఆ సంస్థ ఛైర్మన్ డాక్టర్ వి ఆర్ ఎస్ రాజు బుధవారం అందజేశారు.దాదాపు మూడున్నర దశాబ్దాల నుంచి విద్యారంగంలో విశిష్ట సేవలను అందించినందుకు ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.విద్యా రంగంలో ఆయన అందించిన సేవలకుగాను ప్రజాప్రతినిధులుగా, న్యాయవాదులుగా, ఉపాధ్యాయులుగా,రెవెన్యూ అధికారులుగా, పోలీసు అధికారులుగా ఎక్సైజ్ అధికారులుగా, ఆర్థిక శాఖ అధికారులుగా గుర్తింపు పొందారని,అందుకోసం మెట్ పల్లి ప్రిన్సిపాల్ ను ఎంపిక చేశామని ప్రగతి ఫౌండేషన్ ఛైర్మన్ రాజు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్యను ఘనంగా శాలువాతో సన్మానం చేయడంతో పాటు ఒక మెమోంటో, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.సామాజిక రంగాలలో అనేక మంది వ్యక్తులు ఉన్నారని,వారిని ఎంపిక చేసి అలాంటి ఉత్తమ అవార్డులను అందించాలని "ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార్ 2024 అవార్డు" గ్రహీత డాక్టర్ కే.వేంకయ్య ఫౌండేషన్ నిర్వాహకులకు సూచించారు. ఈ అవార్డును అందుకోవడం వల్ల తనకు మరింత బాధ్యత పెరిగిందని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.అవార్డును ప్రదానం చేసినందుకు ప్రగతి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ వి ఆర్ ఎస్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిగ్రీ కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ , సర్పంచ్ ప్రతాప్ సింగ్ ,నాయకులు మంచి కట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల, దీపాలంకరణ పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి డేను పురస్కరించుకొని ఆర్జీ 2 ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు, దీపాలంకరణ పోటీలను నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 14న మహిళలకు, పిల్లలకు ఆట పోటీలు, అదే రోజు సాయంత్రం మహిళ ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 16న లేడీస్ క్లబ్ మహిళలకు, ఎన్సిఓఎ క్లబ్ మహిళలకు ఆట పోటీలు చేపడుతామని, 20న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విజేతలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జిఎం బి.వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలించిన కమిషనర్

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ గురువారం పరిశీలించారు అనంతరం కమిషనర్ గమాట్లాడుతూ మూడవ నాలుగవ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలించడం జరిగిందని ఇల్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తు ఆధారంగా మున్సిపల్ సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల సర్వే పగడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపినారు ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత ఉన్నవారికి నిరుపేద కుటుంబాలకు ఇళ్ళను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని సిబ్బందికి ఆదేశించడం జరిగిందని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ మెప్మా టి ఎం సి సోమిడిశివ వార్డ్ ఆఫీసర్స్ గజేందర్,నవీన్,ప్రగతి ప్రజలు పాల్గొన్నారు

## డీఎస్పీకి ఎస్సీ ఎస్టీ జేఏసీ కమిటీ సభ్యుల సన్మానం

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణానికి డిఎస్పిగా రాములు రావడంతో మెట్పల్లి పట్టణంలో గల ఎస్సీ ఎస్టీ కోరుట్ల నియోజకవర్గం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానం చేయడం చేయడం జరిగింది బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని డిఎస్పి రాములు అందించినారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జాయింట్ యాక్షన్ అధ్యక్షులు బర్ల సాయన్న, బాల్కశంకర్, బడే లక్ష్మణ్, మేకల హన్మండ్లు, గోరుమంతుల ప్రవీణ్, గోరు మంతుల సురేందర్, నర్స గౌడ్, శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



**-కాంగ్రేస్ నాయకులు కృష్ణారావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఖిఇందిరమ్మఖి ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని చౌల మద్ది గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను గురువారం కృష్ణారావు పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక విషయంలో పేద

# ఈనెల 14న కామన్ డైట్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రెసిడెన్స్ పాఠశాల విద్యార్థులకు పౌష్టికరమైన, రుచికరమైన ఆహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, కే.జీ.బీ.వి , మాడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమ ప్రారంభోత్సవము పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ డిసెంబర్ 14న ప్రభుత్వ ఆదేశాల మేరకు కామన్ మెనూ కార్యక్రమం ప్రారంభోత్సవము ఉంటుందన్నారు. విద్యార్థులకు కామన్ డైట్ ప్లాన్ డిసెంబర్ 14 నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. కామన్ డైట్ ప్లాన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించి ప్రారంభోత్సవ కార్యక్రమం చేయాలని కలెక్టర్ సూచించారు. డిసెంబర్ 14న కామన్ డైట్ ప్రారంభోత్సవము జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని , హాస్టల్స్ లో కామన్ డైట్ వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి హాస్టల్ లో ఒకే రకమైన ఆహారం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. కిచెన్ , డైనింగ్ ఎరియా నిర్వహణ మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిసెంబర్ 14న ఉదయం 11 గంటలకు వి.ఐ.పి. రెసిడెన్షియల్ పాఠశాలలకు చేరుకుంటారని, 11 నుంచి 12 గంటల వరకు పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని, 12 నుంచి 12.30 గంటల వరకు పిల్లలతో ఇంటరాక్షన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అనంతరం కామన్ డైట్ ప్లాన్ సంబంధించిన హాండ్ బుక్ ముఖ్య అతిథి చే ఆవిష్కరించి ప్రసంగించడం జరుగుతుందన్నారు. అనంతరం 1 గంటలకు ముఖ్య అతిథి, పిల్లలు పిల్లలు తల్లి దండ్రులతో పాటు భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. శనివారం నాడు కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున ఆరోజు నాన్ వెజ్ ఆదివారం మెనూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మెటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచడం జరిగిందన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం గురించి తల్లిదండ్రులకు కామన్ డైట్ లాంచ్ సందర్భంగా తెలియజేయాలని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒకే డైట్ ప్లాన్ అమలు అవుతుందని తెలిపారు. పిల్లలకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలలకు సరుకులు ఏ విధంగా వస్తున్నాయి కిచెన్ లో ఏ విధంగా భద్రపరచాలి, విద్యార్థులకు రుచికరమైన ఆహారం తీసుకోవాల్సిన చర్యలు అంశాల పై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కిచెన్, డైనింగ్ ఏరియా లను శుభ్రం చేయాలని, ఆ ప్రాంతాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఈవో జగన్మోహన్ రెడ్డి, రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్.సి. ఓ.లు, ప్రిన్సిపాల్, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**-అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల అబ్జర్వర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపర్ ఇండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, లోకల్ రూట్ ఆఫీసర్లకు గురువారం శిక్షణ నిర్వహించారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, టీజీ పీఎస్సీ ఆదేశాల మేరకు జిల్లాలో 15,16 తేదీలలో ఉదయం 10.00, 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00, 05.30 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షకు మొత్తం 7163 మంది పరీక్షకు హాజరుకా నున్నారని వెల్లడించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని స్పష్టం చేశారు. జిల్లాలో 26 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం అబ్జర్వర్స్ 26, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 26 చీఫ్ సూపర్ ఇండెంట్స్ 26 ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పరిశుభ్రత పనులు చేయించాలని, సెస్ అధికారులు కరెంట్ సరఫరాలో లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు ఒక రోజు ముందే చూసుకోవాలి సూచించారు. బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు పరీక్ష రోజు నిర్దేశించిన సమయాన్ని కంటే ముందే చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులు మినహా ఏమీ వెంట తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఏ ఎస్ పి చంద్రయ్య , ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపరెంట్లు , ఆర్సీఓ, జేఎన్టీయూ అగ్రహారం కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**- టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా సర్వ శిక్ష లో విధులు నిర్వహిస్తున్న వివిధ రకాల సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మూడో రోజు చేరుకున్న సర్వశిక్షా ఉద్యోగులు దీక్ష శిబిరంలో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో దీక్ష సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ సర్వ శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రమ దోపిడికి గురి అవుతున్న వీరికి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని. ఈ కార్యక్రమంలో రాజన్న జిల్లా గిశిగినీ బాధ్యులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి పార్వతి తిరుపతి వేములవాడ అర్బన్ రూరల్ మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొజ్జ కృష్ణ మహేష్ శ్రీనివాస్ సంతోష్ లు తదితరులు పాల్గొన్నారు



# సీఎం కప్‌ను ప్రారంభించిన తహసిల్దార్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో దాసరి హన్మయ్య జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో సీఎం కప్పు ప్రారంభోత్సవానికి తహసిల్దార్ బి యాకన్న, ఎంపీడీవో జి తిరుపతి , ఎంఈఓ వై రమేష్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ఏర్పడి ఒక్క సంవత్సరం అవుతున్న సందర్భంగా విద్యార్థులు ఆటలలో రాణించాలని పాఠశాల విద్యార్థుల కోసం సీఎం కప్పు నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలుపు ఓటములు సహజమని విద్యార్థుల మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని విద్యా ర్థులు చదువుతోపాటు ఆటలలో రాణించాలన్నారు. అదేవిధంగా మండలంలోని క్రీడాకారులు తమ ప్రతిభను కనబరచాలని క్రీడలలో మంచిగా ప్రదర్శించి జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారన్నారు అనంతరం తహసిల్దార్ యాకన్న టాసువేసి వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ షబ్బీర్, గ్రామపంచాయతీ కార్యదర్శి నయీమ్, కనగర్తి హెచ్ఎం రజాక్, కొలనూరు హెచ్ఎం ఏసుదాసు, వివిధ పాఠశాల పీటీలు , విద్యార్థులు ,స్థానిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రెడ్డి సంఘం అధ్యక్షులుగా రవీందర్ రెడ్డి ఎన్నిక

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం తడగొండ రెడ్డి సంఘం అధ్యక్షులుగా గుడి రవీందర్ రెడ్డి, కార్యదర్శిగా మిరియాల సాకేత్ రెడ్డి, క్యాషియర్ గా గోదల మనోహర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... మా పై నమ్మకంతో మాకు ఈ పదవి అప్పజెప్పిన రెడ్డి సంఘం సభ్యులందరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు వైద్య పరీక్షలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థి నులకు బోయిని పల్లి వైద్యా ధికారి కార్తీక్ వైద్య పరీక్షలు నిర్వ హించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వంట గదిని పరిశీలించి పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చలి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు.

# ఉచిత కంటి శస్త్ర చికిత్సల కోసం చల్మెడ తరలింపు

ఓదెల ప్రభాత వార్త



ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా అందులో నుండి 36 మందిని ఉచిత కంటి శస్త్ర చికిత్సల కోసం కరీంనగర్ చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కి బుధవారం తరలించిన సింగల్ విండో ఛైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 36 మంది ఉచిత కంటి శస్త్ర చికిత్స చేయించు కుంటున్న వీరందరికి ఎలాంటి లోటు రాకుండా వీరికి ఉచిత రవాణా భోజన వసతులు ఏర్పాటు చేశామని వారన్నారు ఈ కార్యక్రమంలో నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్, డా. అనురాగ్ పవార్, ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్, గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ పల్కపాటి రాజేష్ కుమార్, గ్రామ కార్యదర్శి కుమారస్వామి, నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ పాల్గొన్నారు.

# సేవంత్ డే పాఠశాలలో 2024 సిఎం కప్ పోటీలకు ఎంపికలు

మాడుగులపల్లి డిసెంబర్ 12 ప్రభాత వార్త :

మాడుగులపల్లి మండలంలోని సేవంత్ డే పాఠశాలలలో సిఎం కప్ 2024 కు డిసెంబర్ 13 న ఖో ఖో, వాలీ బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీ లకు, ఎంపికలు జరుగుతున్నట్లు, మండలంలోని అన్ని పాఠశాలల నుంచి ఉత్సాహవంతులైన, విద్యార్థులను ఈ ఎంపిక పోటీలలో పాల్గొనుటకు, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సహించవలిసిందిగా ఇక్కడ ఎంపికైన విద్యార్థులను, జిల్లాస్థాయి పోటీలలో తలపడనున్నట్లు మాడుగులపల్లి ఎంపిడివో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకు తెలిపారు,

# జాతిని జాగృతం చేస్తున్న పిల్లి సుధాకర్

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్

**చొప్పదండి ప్రభాతవార్త** :జాతీయమాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లిసుధాకర్ జాతిని జాగృతం చేస్తూ మాలలలో ఐక్యతను తీసుకొని వస్తున్నారని కరీంనగర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కాడే శంకర్ అన్నారు ఈ మేరకు హైదరాబాదులో పిల్లి సుధాకర్ వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర చేసిన సందర్భంగా పిల్లి సుధాకర్ రమ్యశ్రీ దంపతులకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు పాదయాత్రలతో మా లాలలో ఎంతో చైతన్యం వచ్చిందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి కిలోమీటర్లు చేపట్టిన పాదయాత్రలో ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు ప్రభుత్వం వర్గీకరణను విరమించుకోవాలని సుప్రీంకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి వెంకటేష్ చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు



### ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో

## ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**మల్యాల, ప్రభాతవార్త**:మల్యాల మండలంలోని లంబాడి పెల్లి గ్రామంలో శ్రీ పద్మావతి సమతే ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ సేవ సమితి ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, గురువారం ఆలయంలో పుణ్యాహవాచనం, అష్టోత్తర శత కలశాభిషేకం, మహా శాంతి హోమం ,మహా పూర్ణాహుతి ,శయనాదివాసం, మూర్తి హోమం పూర్ణాహుతి మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మల్యాల మాజీ జెడ్పిటిసి కొండ పలకల రామ్ మోహన్ రావు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ తో పాటు పలువురు భక్తులు హాజరై శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, కార్యక్రమం లో నిర్వాహకులు మరాఠీ సత్తయ్య ఆలయ అర్చకులు పాల్గొన్నారు,



## చిగురుమామిడి రైతులకు శుభవార్త

**చిగురుమామిడి, ప్రభాతవార్త** :మంత్రి పోన్నం ప్రభాకర్ కు, ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తం కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి. చిగురు మామిడి మండల రైతులు గత వర్షాకాలం భారీ వర్షాలతో ఇసుకతో నిండిన చిగురుమామిడి మండల మిడ్ మానేరు కెనాల్ పునరుద్ధరణకు శుభారంభం జరిగింది. మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఈ సమస్యను తీవ్రంగా పరిగణించారు. రైతుల సమస్యలపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, కెనాల్ ఇసుక తొలగింపు పనులకు గాను రూ. 15 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తక్షణమే కెనాల్ అధికారులను సమావేశపరిచి, పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు, కెనాల్ నుండి ఇసుకను తొలగించి, వారం పది రోజుల్లో యాసంగి పంటల కొరకు నీటిని విడుదల చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ నిర్దేశించారు. దీంతో చిగురుమామిడి మండల రైతులు పెద్దఎత్తున లబ్ధి పొందనున్నారు. రైతు సంక్షేమం కోసం మంత్రి పోన్నం కెనాల్ ను శుభ్రం చెయ్యాటానికి నిధులు ప్రకటించిన సందర్భంగా ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే పంటల సాగుకు నీరందుతుండంతో రైతులు తమ యాసంగి పంటలను సాగుచేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సుందరగిరి మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయాన్ని దర్శించిన ఆల్ఫోర్స్ సంస్థల అధినేత

**శంకరపట్నం ప్రభువార్త:**
మండలంలోని వంకా య గూడెం గ్రామ అయ్యప్ప దేవాలయా న్ని గురువారం దర్శిం చుకున్న ఆల్ ఫోర్స్ కాలేజీల అధినేత నరేంద్ర రెడ్డి ఈ సంద ర్భంగా తోటి అయ్యప్ప భక్తులతో సహబంతి భోజనము చేసి స్వామివారిని దర్శించుకున్నారు అర్చకులు పో లో సుమన్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అ య్యప్ప భక్తులు మాతంగి శ్రీనివాస్ సతీష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్టీసీ డ్రైవర్ కనకయ్య మృతినివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**
:చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బిస కనకయ్య గత రెండు సంవత్సరాలుగా అనారో గ్యంతో బాధపడుతూ బుధవారం రోజున సాయం త్రం ఐదు గంటల ప్రాంతంలో తన నివాసంలో మృతి చెందారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. కనుకయ్య మృతి పట్ల సిపిఐ మండల శాఖ నాగెల్లి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో మృతునికి ఘన నివాళులు అర్పించారు. కనుకయ్య పార్థివ దేహం పై ఎర్ర కండువాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కనకయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం సిపిఐ మండల శాఖ కార్యదర్శి నాగలి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ బీస కనకయ్య పార్టీ బలోపేతం కోసం శ్రమించాడని, బడుగు బలహీన వర్గాల పట్ల సానుభూతితో వ్యవహరించేవారని, సిపిఐ గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి సమావేశాల్లో చురుగ్గా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసేవారని తెలిపారు. కనుకయ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్పందించి ఎప్పటికప్పుడు బడుగు బలహీన వర్గాల ప్రజల స్థితిగతులను పార్టీ అధిష్టానానికి తెలియపరిచేవరని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ పరంగా తీర్చుటకు నాయకులపై ఒత్తిడి తీసుకువచ్చేవారని అన్నారు. ప్రజలలో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన బీస కనకయ్య మరణం చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తపరి చారు కనకయ్య కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుని కోరారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల శాఖ కార్యదర్శి గడిపే మల్లేశం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్ర కోల రాజయ్య, సిపిఐ సీనియర్ నాయకులు గడ్డం రామిరెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ తేరాల సత్యనారాయణ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అల్లెపు జంపయ్య, ప్రజాపక్షం రిపోర్టర్ రాజమోళి, రావుల మోహన్, రొడ్డ రవీందర్ తదితరులు పాల్గొన్నారు



### జాతీయస్థాయి

## బెస్ బాల్ క్రీడాలకు విద్యార్థులు ఎంపిక



**మానకొండూర్, ప్రభాతవార్త** : మానకొండూరు మండల పరిధి లోని వెల్ది గ్రామ ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులు కే, సాయి చరణ్ , జె,హాసిని జాతీయస్థా యి బెస్ బాల్ క్రీడాలకు ఎంపి కైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాపెల్లి శ్రీనివాస్ గురు వారం తెలిపారు. వెల్ది గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో చదువుతున్న సాయి చరణ్, హాసిని ఇద్దరు విద్యార్థులు ఇటీవల నిర్మల్ జిల్లా ఎన్టీఆ ర్ స్టేడియంలో 68వ స్టేట్ లెవెల్ టోర్నమెంట్లో క్రీడా పోటీలు నిర్వహించ గా, పాఠశాల విద్యార్థులు ఇద్దరు ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి క్రీడాలకు ఎంపికైనట్లు తెలిపారు. డిసెంబర్ 17 నుండి 21 వరకు ఢిల్లీలో జరిగే జాతియ స్థాయి క్రీడలో విరు పాల్గొన్నట్లు తెలిపారు. క్రీడాలో రాణిస్తున్న విద్యార్థులను జిల్లా విద్యాధికారి సిహెచ్ వి జనార్దన్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్ ,పిడి యూనిస్ పాషా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## రేవెల్లిలో గుడుంబా స్వాధీనం



**చొప్పదండి, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రేవెళ్ల గ్రామంలో గుడుంబాను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసనట్లు కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ ఆధ్వర్యంలో రేవెళ్ల గ్రామంలో దాడులు నిర్వహించగా కుంటాల అంజయ్య వద్ద రెండు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడుంబా ను ఎవరు అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు గుడుంబాను తయారుచేసిన వారిపైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు అనిల్ కుమార్ స్వప్న పలువు సిబ్బంది పాల్గొన్నారు

## మ్యాడంపల్లిలో వ్యక్తి సజీవ దహనం



**మల్యాల, ప్రభాతవార్త:** ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉన్న వ్యక్తి సజీవ దహనం అయిన విషాద సంఘటన మల్యాల మండలం మ్యాడంపల్లి లో చోటుచేసుకుంది, పోలీసులు, స్థానికుల కథనం మేరకు, మండలంలోని మ్యా డం పల్లి కి చెందిన గాతం తిరుపతి (42) ట్రాక్టర్ డ్రైవర్ గా కొనసాగుతున్నాడు, ఇతని భార్య కొడిమ్యాల్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుండగా, ఇద్దరు పిల్లలతో కరీంనగర్లో ఉంటున్నారు, కాగా తిరుపతి గ్రామంలో ట్రాక్టర్ తో వ్యవసాయ పనులు మొదలు కావడంతో ఉన్న తన పాత పెంకుటిల్లులో ఉంటున్నాడు, ఇదివరకే సగం కూలిపోయిన ఇంటి లో ఒక భాగంలో పై కప్పు కూలి పో కుండా తాత్కాలిక ్గా కర్రలతో మరమ్మతు చేసుకున్నాడు , బుధవారం తిరుపతి ఇంట్లో నిద్రపోగా అర్ధరాత్రి మంటలు చేలరేగడం స్థానికులు గమనించి పోలీసులకు ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించారు, అప్పటికే ఇల్లు పైకప్పు కూడా కూలిపో యి షా ర్ట్ సర్క్యూట్ మంటల్లో తిరుపతి సజీవ దహనమయ్యాడు, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి సజీవ దహనమైన తిరుపతిని గుర్తించి పోస్టుమార్టంకు తరలించారు, సంఘటన స్థలానికి మల్యాల సీఐ నీలం రవి చేరుకొని విచారణ జరిపి కేసు నమోదు చేశారు,

## సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేత

**మల్యాల, ప్రభాతవార్త:** మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం జిల్లా సహకార అధికారి, మండల ప్రత్యేక అధికారి మనోజ్ కుమార్ బహుమతులను అందజేశారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి ,ఎంపీ ఓ ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి జయ సింహా రావు, ఏఎస్ఐ రుద్ర కృష్ణకుమార్, తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ నాయకులు ఆనంద రెడ్డి, నేరెళ్లసతీష్ రెడ్డి ,శనిగరం తిరుపతి పాల్గొన్నారు

కరీంనగర్ వార్త

# హాస్టళ్లలో నూతన డైట్ మెనూ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్ , ప్రభాతవార్త:** ప్రభుత్వం 40 శాతం మేర డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టల్లో కొత్త డైట్ మెనూ అమలు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం వసతి గృహాల ప్రత్యేక అధికారులు, వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వసతి గృహాల్లోని విద్యార్థులందరికీ ఒకే రకమైన ఆహార మెనూను ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయమని అన్నారు. ఈనెల 14న జిల్లాలోని 110 సంక్షేమ హాస్టల్లలో నూతన డైట్ విధానాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలని వెల్ఫేర్ అధికారులకు సూచించారు. ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని హాస్టల్లలో శుభ్రమైన నీటితో వంట చేయాలని, పారిశుధ్యం నిర్వహణ సరిగ్గా ఉండాలని అన్నారు. నూతన మెనూ విధానాన్ని హాస్టల్లో ప్రదర్శించాలని తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సరుకుల సరఫరాదారు నాణ్యమైన సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్ట్ రద్దు చేయాలన్నారు. వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, సోలార్ వాటర్ హీటర్లను మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు హాస్టల్లను తప్పనిసరిగా సందర్శించాలని, విద్యార్థుల హాజరును పరిశీలించాలని తెలిపారు. హాస్టల్లలో మరమ్మతులు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నాగలేశ్వర్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, వసతి గృహాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారుల పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థికి జాతీయ స్థాయిలో రజత



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** ప్రపంచంలో చదరంగ క్రీడకు ప్రత్యేకత ఉందని విశ్వఖ్యాతిని పొందవచ్చని అల్ఫో ర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని నర్మదాపురంలో జరిగిన 68వ ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి పాఠశాల అండర్ 17 చదరంగ పోటీల్లో రజత పత కం సాధించిన వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాల కు చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సుప్రీ త్‌ను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. అలాగే క్రీడల్లో రానిస్తున్నా విద్యార్థి తల్లితండ్రులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపట్ల అవగాహన కల్పిం చడమే కాకుండా వాటిల్లో పాల్గోనడానికి అవకాశాలు కల్పిస్తూ చేయూత స్తున్నామని చెప్పారు.

## సీఎం చెప్పిన కదలని అధికారులు..

### సోలార్ సమస్యపై జాయింట్ కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు ..

**గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్**



మానకొండూర్, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ గురుకులాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే గతంలోని సోలార్ సిస్టం ద్వారా విద్యార్థులకు చలికాలం లో వేడి నీళ్ల అందించాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. సీఎం ఆదేశాలని జిల్లా అధికారులు పట్టించుకోవడంలేదని గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ మొగు రం రమేష్ గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. మానకొండూరు దేవంపల్లి గురుకుల పాఠశాలలో సోలార్ సిస్టం ఉన్నప్పటికీ అవి పని చేయకపోవడంతో పిల్లలకు వేడి నీళ్ల అందించడం లేదని దేవంపల్లి గురుకుల పేరెంట్స్ ప్రజావాణిలో ఇప్పటికే జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అయినప్పటికీ సోలార్ సిస్టం అధికారులు , ఇంజనీరింగ్ అధికారుల్లో చలనం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం ఏం చెప్పినా అధికారులు నిర్లక్ష్యం తో పట్టించుకోక పోవడంతో ఎస్సీ గురుకుల విద్యార్థులు చలికాలంలో చల్ల నీళ్లతో చలికి గజగజ వణుకుతూ స్థానాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సోలార్ సిస్టం రిపేర్ చేయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల గురుకుల తల్లిదండ్రులం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని రమేష్ తెలిపారు.

# యశోదలో ఆర్టిరియోవెనస్ మాల్ఫార్మేషన్ చికిత్స



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** తల,మెడకు సంబంధించిన ఆర్టెరియోవెనస్ మాల్ఫార్మేషన్ (ఏవియం) వ్యాస్కూలర్ ట్యూమర్ కి విజయవంతమైన చికిత్స తో ప్రాణాలను కాపాడటం జరిగిందనీ యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ వాస్కులర్,ఎండోవాస్కులర్ సర్జన్ డాక్టర్ దేవేందర్ సింగ్ తెలిపారు...గురువారం కరీంనగర్ లో యశోద హాస్పిటల్ లో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించారు... హైదారాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ లో వైద్య నైపుణ్యం నిబద్ధతను మరోసారి ప్రదర్శించిందన్నారు. కరీంనగర్ కి చెందిన జస్బీర్ సింగ్ అనే పేషంట్ కు ఈత కొట్టేటప్పుడు తీవ్ర గాయం కావడంతో పరిస్థితి తీవ్రమై యశోద హాస్పిటల్ కి తరలించారన్నారు. అతని తల, మెడ నుంచి అనియంత్రిత రక్తస్రావం జరిందన్నారు. అలా రక్తస్రావం జరగడం వల్ల ఎక్కువ రక్తం పోవడమే గాక, హైపోటెన్షన్ షాక్కు దారితీసిందన్నారు. ఆ తరువాత వెంటనే ఎమర్జెన్సీ కేర్ టీమ్ వారు రక్తస్రావాన్ని నియంత్రించడానికి అతనికి అత్యవసరమైన రక్తమార్పిడి చేసి తన యొక్క స్థితిని మెరుగుపరచడానికి అతనిని క్యాథ్ ల్యాబ్కు తరలించామన్నరు. అన్ని పరీక్షలు చేసిన తరువాతే ఆర్టెరియోవెనస్ మాల్ఫార్మేషన్ సమస్య అని తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇది పుట్టినప్పటి నుంచి ఉన్న అరుదైన, తీవ్రత కలిగిన వాస్కులర్ ట్యూమర్ గా నిర్ధారించడం జరిగిందన్నారు. ఈ సమస్యకు మల్టీడిసిప్లినరీ బృందం దశలవారిగా చికిత్స విధానాన్ని చెప్పట్టారన్నారు. మొదటగా పేషంట్ ని స్థిరీకరించడానికి అధునాతన ఎండోవాస్కులర్ పద్ధతులను ఉపయోగించి రక్తస్రావ నాళాలను నిరోధించబడ్డాయన్నారు. మరుసటి రోజు, చుట్టుపక్కల రక్తనాళాలు, గాయపడిన కణజాలాలు , కండరాలతో పాటు కణితిని పూర్తిగా తొలగించడానికి 12 గంటలు ఆపరేషన్ పక్రియ నిర్వహించబడిందన్నారు. వాటితో పాటు వాస్కులర్ ,ప్లాస్టిక్ సర్జన్ల బృందం ఉచిత ఫ్లాప్ గ్రాఫ్టింగ్ పక్రియ ద్వారా లోపాన్ని జాగ్రత్తగా పునర్ నీర్మించబడిందన్నారు. యశోద హాస్పిటల్స్ యొక్క అధునాతన మోలిక సదుపాయాలు దాని అనుబంధ సర్జరీ బృందాల సహకారం నైపుణ్యం కారణంగా పేషంట్ సాఫీగా కోలుకోవడం జరిగిందన్నారు. ఈ స్థితికి విజయవంతంగా చికిత్స చేయడానికి, సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ఎండోవాస్కులర్ నైపుణ్యంతో పాటు మంచి సమన్వయంతో కూడిన మల్టీడిసిప్లినరీ విధానం అనేది అవసరమన్నారు. యశోద హాస్పిటల్స్ లో ఇటువంటి ప్రాణాంతక కేసులను సమర్ధవంతంగా ఎదుర్కొనే నైపుణ్యాలు, సాంకేతికతను కలిగి ఉన్నా డాక్టర్లు ఉన్నారన్నారు. .యశోద హాస్పిటల్స్ లో గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ మరియు మలక్పేట్, హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చురుకైన నాయకత్వం, బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందిందన్నారు. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుందన్నారు. అరుదైన,సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుందన్నారు. తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్ధంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉందన్నారు. అందుబాటులో ఉండే ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందన్నారు.

## డబ్ల్యూజేఐలో చేరికలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జర్నలిజం వృత్తిలో నానాటికి విలువలు దిగజారి పోతుండడం పట్ల బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి విలువల పెంపుదల కోసం నవతరం పాత్రికేయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బిఎంఎస్ కార్యాలయంలో చిగురుమామిడి మండలనికి చెందిన 15 మంది విలేకరులు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియాలో చేరారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలుకుతూ విలేకరులు కేవలం వార్త సేకరణకే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం కావాలనిసూచించారు. జర్నలిజం రంగంలోకి కొత్తగా వస్తున్న వారికి వృత్తి శిక్షణతో పాటు, డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, నేత్ర , రక్త నిర్ధారణ పరీక్షల శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టు సంఘాలకు సంఖ్యా బలమే ముఖ్యం కాదని, నిజాయితీతో, నిబద్ధతతో, పనిచేసే జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని చెప్పారు. నూతన సంవత్సరంలో డబ్ల్యూజేఐ కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసమే నిరంతరం పనిచేసే నాయకత్వం వెంట జిల్లాలోని జర్నలిస్టులు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా జర్నలిస్టులకు నిరంతరం తాము అండగా ఉంటామని, వారి సమస్యలపై రాజీలేని పోరాటాలు సాగిస్తామని, వారి కష్ట,సుఖాల్లో భాగస్వాములు అవుతామని తెలిపారు. జర్నలిస్టుల వసుదైక కుటుంబం తమలక్ష్యమని, ఆ లక్ష్యసాధనలో జిల్లాలోని జర్నలిస్టులందరూ భాగస్వాములు అవుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. చిగురుమామిడి ప్రెస్ క్లబ్ (రిజిస్టర్డ్ నెంబర్ 347/2024) అధ్యక్షుడు చిట్టంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాకం కరుణాకర్ ల ఆధ్వర్యంలో కే బాలయ్య, పత్తెం రమేష్ ,మారుపాక రమేష్, రవీందర్, తాళ్ల నరేష్ , గుడికందుల దేవదాస్, బోయిన సంపత్, బొల్లబత్తిని మహేష్, ముంజ శ్రీకాంత్, తదితరులు డబ్ల్యూజేఐ సభ్యత్వం తీసుకున్నట్లు వారు వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ జిల్లా నాయకులు టి సత్యనారాయణ, దారం జగన్నాథ రెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ, ప్రసాద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధం



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ టౌన్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో బుధవారం రాత్రి సమయంలో, ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా నగరంలోని పలు చోట్ల ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలు , మైనర్ డ్రైవింగ్, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించామన్నారు. ఈ తనిఖీల్లో 54 వాహనాలను సీజ్ చేయగా, 18 మంది పై మద్యం తాగి వాహనం నడిపిన వారు పట్టుబడ్డారు. అంతేకాకుండా పోర్టుబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ను ఉపయోగించి అనుమానాస్పద వ్యక్తులను తనికీ చేశారు. నార్కోటిక్ ,డ్రగ్ సబ్ స్టాన్స్ గుర్తించుటలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీస్ జాగిలం లియో తో పలు వాహనాలు , బస్ స్టాండ్ లోని కార్గో సర్వీస్ లో గల పార్సెల్ లు మొదలగు చోట్ల తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏసీపీలు గోపతి నరేందర్ , మాధవి లతో పాటు టౌన్ డివిజన్ లోని ఇన్ స్పెక్టర్లు కోటేశ్వర్ , విజయ్ కుమార్ , జాన్ రెడ్డి లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగల్లారా ఏకంకండి.. ఐక్యవేదిక పిలుపు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ కులస్తులంతా ఏకకావాలని, మాదిగ హక్కుల సాదన కోసం, ఒకటిగా పోరాడాలని రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ టిపిసిసి ఎస్సి, ఎస్టి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్‌లు గురువారం హుజురాబాద్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండ శ్రీనివాస్, తిప్పారపు సంపత్‌లు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధనకై మాదిగలను అంత ఏకతాటిపై తీసుకురావడానికి వివిధ రాజకీయ పార్టీలలోని ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రజాసంఘాల, కులసంఘాలలో పనిచేస్తున్న మాదిగలంత ఏకం చేయడంలో భాగంగా, ఈ నెల 15న మధువాని గార్డెన్ ప్రాంగణంలో ఉదయం 10.30 గంటలకు మరో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అనిచివేతలకు గురై జీవితాలను వెల్లదిస్తున్న మాదిగలంత ఏకమై తమ గొంతును వినిపించేందుకు సిద్ధం కావాలని శ్రీనివాస్, సంపత్‌లు పిలుపునిచ్చారు.



పోరాటాలతోనే మాదిగ జాతి సమస్యలు పరిష్కారం అవుతుయాని వారు పేర్కొన్నారు. రేపు జరిగే సమావేశంలో మాదిగ హక్కులతో పాటు అనేక కీలక అంశాలపై తీర్మాణాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచంద్రం, మాదిగ మేధావుల ఫోరం గౌరవఅధ్యక్షులు వేల్పుల రత్నం, నాయకులు వేల్పుల ప్రభాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికే నా మొదటి ప్రాధాన్యత

### -- డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: విద్యాభివృద్ది కే ఎల్లప్పుడు నా మొదటి ప్రాధాన్యత ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో నూతన షెడ్డు అదనపు గదికి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో వాకర్స్ తో ముఖాముఖి కోసం రాగా పలువురు యువకులు గ్రంథాలయంలో ఉన్న ఇబ్బందుల గురించి వివరించగా వెంటనే వారికి గ్రంథాలయ అభివృద్ధి కోసం సహాయం చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం భవన అభివృద్ధి కోసం లక్ష రూపాయలను విరాళంగా అందించాలని, దీనితో రేకుల షెడ్డు అదనపు గది నిర్మాణం చేపట్టారని, విద్యారంగ అభివృద్ధి కోసం ఎంత ఖర్చు అయిన సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. నిజామాబాద్ – ఆదిలాబాద్ ప్రాంతాల్లో సైతం గ్రంథాలయ అభివృద్ధి కోసం డబ్బులు విరాళంగా ఇచ్చి అభివృద్ధి చేశానని, గతంలో ఉన్న వారు నిర్లక్ష్యం చేయడం వల్లనే ఇలాంటి



సమస్యలు ఉన్నాయని, తాను ఎన్నికల కోసం కాకపోయినా విద్యారంగా అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాలు చేపట్టానని వివరించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం పలువురికి వీఎన్నార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, లైబ్రేరియన్ కనకలక్ష్మి, నాయకులు తిప్పారపు సంపత్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, గవ్వ వంశీధర్ రెడ్డి, పంజాల శ్రీనివాస్, వేల్పుల ప్రభాకర్, వేల్పుల రత్నం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సర్టిఫికెట్ల అందజేత

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని బాలుర జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో మంగళవారం నుండి గురువారం వరకు నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జమ్మికుంట ఎంపీడీవో భీమేష్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో భీమేష్ మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపీడీవో భీమేష్, ఎంఈఓ హేమలత, బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానందం, పీడీలు, పిఈటి లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలపై అన్ని పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఎంపీడీవో భీమేష్ సమావేశం నిర్వహించారు. మండలంలోని 20 గ్రామ పంచాయితీలలో మొత్తం 188 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కే. భీమేశ్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, కార్యాలయం పర్యవేక్షకులు శైలజ రాణి, బీజేపీ మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసి అనంతరం విద్యార్థులతో 18 మందితో కళాశాల కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యార్థులకు మధ్యాహ్న భోజనము అమలు చేస్తామని చెప్పి ఇంత వరకు కూడా దానిపైన ఎలాంటి ఊసే లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు రావలసిన స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ బస్ పాస్ లు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గా అంజి, రాకేష్, ఉపాధ్యక్షులు అజయ్, రాంచరణ్, సహాయ కార్యదర్శి శౌర్య తేజ, వివేక్, సభ్యులు చరణ్, పవన్, వినయ్, కలీం, శ్రీహిత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పోలింగ్ స్టేషన్ ల ఏర్పాట్ల పై పార్టీల ప్రతినిధులతో సమావేశం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. శ్రీధర్ సమావేశమై రేపు జరుగబోయే పంచాయితీ ఎన్నికలలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ల పై చర్చించి పలు సూచనలు, సలహాల మేరకు స్వీకరించి చివరిగా పోలింగ్ కేంద్రాలను నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, చరణ్, కాంగ్రెస్ నాయకులు రామ్ గోపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సీపీఎం నాయకుడు పిల్లి రవి లు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా ఉపాధ్యక్షులుగా పులుగు లత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలుగా హుజురాబాద్ కి చెందిన పులుగు లత రెడ్డి ని నియమించినట్లు కమిటి జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పాటైన సంస్థ నియమ, నిబంధనలకు అనుగుణంగా



పనిచేయాలని అన్నారు. అనంతరం లత మాట్లాడుతూ... తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, తనకు పదవి రావడానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర కమిటి సభ్యులు విలాసాగరం పృద్వీరాజ్, ఎండి. హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలి

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామాన్ని యువత విద్యతోపాటు క్రీడలలో రాణించి ఆదర్శ గ్రామంగా నిలపాలని మాజీ గ్రామ సర్పంచ్ అంకతి సాంబయ్య విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపిటిసి లక్ష్మి రవీందర్, మాజీ ఉప సర్పంచ్ పాక కుమారస్వామి సహకారంతో గూడూరు గ్రామ వాలీబాల్ ప్లేయర్స్ కి, సభ్యులకు, స్పోర్ట్స్ టి షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామం అభివృద్ధి యువత చేతిలోనే ఉందని, అందుకు ప్రతి యువకుడు సత్ప్రవర్తనతో ఉంటూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరిగే రాజు, అఖిల్, పున్నం నాగరాజు, వరుణ్, తిరుపతి, వాలీబాల్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# సింగరేణిలో భద్రతది ముఖ్యమైన పాత్ర

**- జిఎం ఎక్స్‌ప్లోరేషన్, క్వాలిటీ రీజియన్ దేబులాల్ బైద్య**

**- ఓసిపి 1లో 55వ భద్రతా పక్షోత్సవాలు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో భద్రత చాలా ముఖ్యమైన పాత్ర పోసిస్తుందని, ఉద్యోగులు తప్పకుండా భద్రత ప్రమాణాలను పాటించాలని జిఎం ఎక్స్‌పో ్లరేషన్, జిఎం క్వాలిటీ రీజియన్ దేబులాల్ బైద్య అన్నారు. సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి 1లో 55వ భద్రతా పక్షోత్సవాలలో భాగంగా ప్రాజెక్ట్‌లో జిఎం ఎక్స్‌ప్లోరేషన్, క్వాలిటీ రీజియన్ దేబులాల్ బైద్య బృందం గురువారం తనిఖీ నిర్వహించారు. బృందాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ జింగిటి రాజశేఖర్ సాదారంగా ఆహ్వానించి, సైట్ ఆఫీస్ వేదిక వద్దకు తీసుకు వెళ్లారు. ముందుగా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస రావు ఉద్యోగులతో భద్రతా ప్రతిజ్ఞ చేయించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటిపి, ఎస్ఒపిల ప్రాముఖ్యతను వివరించారు. 5 స్టార్ రేటింగ్ సాధించడం సులువు కాదని, ఓసిపి 1 గని సాధించిన ఈ ఘనతకు ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఓసిపి 1 ఒక మంచి క్రమశిక్షణ కలిగిన గని అన్నారు. అందుకే గని ఎన్నో బహుమతులను తన పేరుపై నమోదు చేసుకుంటుందని తెలిపారు. ఇటీవల 5 స్టార్ రేటింగ్ సాధించి, సింగరేణిలో రెండవ గనిగా చరిత్రలో నిలిచినందుకు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపి, ఈ సారి మొదటి బహుమతి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రేడ్మెన్ టెస్ట్‌లో ఉత్తీర్ణత పొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. తదనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గనిని వీక్షించి సలహాలు, సూచనలు చేశారు. ఓసిపి 1 ప్రాజెక్ట్ అధికారి జింగిటి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 జిఎం ఎన్.సుధాకర్ రావు, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సి రెడ్డి, ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటా రవీందర్ రెడ్డి, భద్రతా తనిఖీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# వాసిరెడ్డి సీతారామయ్యపై చేసిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు

**- ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఇనుముల రాజమొగిలి తన మెడికల్ అన్‌ఫిట్ విషయంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యపై చేసిన ఆరోపణలు ఎలాంటి నిజం లేదని యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం అన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సీతారామయ్యపై రాజమౌళి చేసిన ఆరోపణలపై పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాల్లో వచ్చిన వార్తలను సీతారామయ్యతో మాట్లాడామని, దీనిపై తనకు ఎలాంటి సంబంధం లేదని, తనను బదునాం చేయడం సరైందికాదని ఆయన అన్నారని వారు తెలిపారు. ఎఐటియుసిలో గత నలభై ఏళ్ల నుంచి ఫిట్ సెక్రటరీ స్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షులుగా యూనియన్ అభివృద్ధి కోసం, కార్మికుల హక్కుల సాధన, సంస్థ అభివృద్ధికి కృషి చేస్తూ అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడు సీతారామయ్యని పేర్కొన్నారు. అలాంటి నాయ కుడిపై ఇనుముల రాజమొగిలి అనవసరంగా ఆరోపణలు చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. మెడికల్ అన్‌ఫిట్ విషయంలో సీతారామయ్య రాజమొగిలి వద్ద ఎలాంటి డబ్బులు తీసుకోలేదని, అవినీతికి పాల్పడలేదని వారు పేర్కొన్నారు. రాజమొగిలి లోకల్ నాయకత్వంతో సంప్రదించకుండా ఏకపక్షంగా విలేకరుల సమావేశం పెట్టి యూనియన్‌ను, సీతారామయ్యను బదునాం చేయడం సరైంది కాదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఉప్పులేటి తిరుపతి, షేక్ అజీం, వి.సుమన్, ఆర్.మహేష్, ఎరవెల్లి రాజయ్య, బండి సతీష్, వి.కిరణ్, కె.రాజేష్, జనగామ జగదీశ్వర్, పల్లె లింగయ్య తదితరులున్నారు.

## మద్యం త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**-ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మద్యం త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ సిఐ అనిల్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ,రాంగ్ రూట్ లో ప్రయాణం నేరమని, వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడిపితే ఇటీవల కోర్టులో ప్రవేశపెట్టగా జైలు శిక్ష విధించారని ఎస్ఐ పేర్కొన్నారు. వాహనాలను నడిపేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలని అతివేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారిన పడి కుటుంబ పరంగా, ఆర్థికపరంగా నష్టపోతారని సూచించారు. వాహనాలను జాగ్రత్తగా నడిపి క్షేమంగా గమ్యం చేరాలని వాహనదారులకు ఎస్ఐ సూచించారు. ఎస్సై రవికాంత్ సిబ్బంది సంజీవ్, మహేష్ తదితరులు ఉన్నారు

## 17న జాబ్ మేళా నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్‌లో మెడ్ ప్లస్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 17న మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ రూమ్ నెంబర్ 225లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్‌ప్లస్ సంస్థలో 20 ఫార్మాసిస్ట్, 30 కస్టం సేల్స్ అసోసియేట్, 50 జూనియర్ అసిస్టెంట్, 15 ఆడిట్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల వారు డిసెంబర్ 17న ఉదయం 11గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310323, 8985336947, 8121262441 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## మాథ్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

**జూలపల్లి,ప్రభాతవార్త:**



బుధవారం రోజున జిల్లా స్థాయి లో టీఎంఎఫ్ వారు నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జూలపల్లి విద్యార్థిని గుంటి అనూష 46/50 మార్కులతో మొదటి బహుమతి సాధించింది. దీనికి కృషి చేసిన మ్యాథ్స్ టీచర్ టి. శ్రీకాంత్ రెడ్డిని,గుంటి అనూష ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సరస్వతి, ఉపాధ్యాయ బృందం శాలువా,పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.

## భయం వీడితేనే పరీక్షలు బాగా రాస్తారు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడితేనే బాగా రాస్తారని, ఉపాధ్యాయుడు పాఠం చెప్పే సమయంలో సరిగ్గా వింటేనే అర్థమవుతుందని, విన్న పాఠాన్నే పరీక్షల ముందు మరోసారి రివైజ్ చేసుకొని పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధిస్తారని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని, స్కల్ఫర్ క్లబ్ ప్రెసిడెంట్, మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ అబ్బు రమేష్ సూచించారు. గోదావరిఖనిలోని బాలికల హైస్కూల్‌లో పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థులు భయం లేకుండా, మానసిక ఒత్తిడి లేకుండా ఒక ప్రణాళిక, 90 రోజుల లక్ష్యాన్ని విద్యార్థులకు వివరించారు. క్లబ్ కార్యదర్శి దేవీ లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి, చదివింది అర్థం చేసుకొని పరీక్షలు రాయాలని, అప్పుడే మార్కులు కూడా బాగా వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్, టీచర్స్ రమాదేవి, విద్యార్థినీలున్నారు.

# పెద్దపల్లి వార్త

## వికెపి గనిలో మల్టీడిపార్ట్‌మెంట్ సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్టీడిపార్ట్‌మెంటల్ సభ్యులు 2024-25 సంవత్సరంలో కంపెనీ ఉత్పాదకత, బొగ్గు రవాణా, 2025-26లో కంపెనీ లక్ష్యాలు, భూగర్భ గనుల యంత్రాల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రాల వినియోగం, సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను తెలిపి, ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, మల్టీ డిపార్ట్‌మెంటల్ సభ్యులు ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ఎస్ఓటుజిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఈ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024 జూలపల్లి మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**జూలపల్లి,ప్రభాతవార్త:**



సీఎం కప్ 2024 జూలపల్లి మండల స్థాయి ఆటల పోటీల నిర్వహణ స్థానిక జూలపల్లి బాయ్స్ హై స్కూల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో పద్మజ,ఎంపీ ఓ అనిల్ రెడ్డి,ఎంఈఓ సరస్వతి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీఓ అనిల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఎంఈఓ సరస్వతి మాట్లాడుతూ ఆటలో గెలుపోటములు సహజమే ఆటల ద్వారా మానవ సంబంధాలు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపినారు.ఈ కార్యక్రమానంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ప్రసాద్,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎస్.లక్ష్మణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కాజా ముజీబుద్దీన్,విద్యా ఉపాధ్యాయ సంఘం,సీఎం కప్ కన్వీనర్ దాసరి రమేష్,పీడీలు మహేందర్,శ్రీనివాస్, పీఈటీలు ఆమని,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 5లో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5లో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం గురువారం ఎస్ఓటుజిఎం గోపాల్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీడిపార్ట్‌మెంటల్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు, వాటి పని తీరు గురించి వివరించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డెన్, బొగ్గు రవాణా, నెల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించేందుకు ప్రణాళిక గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవాల్సిన ప్రణాళిక గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేకర్, ఐఈడి ఎజిఎం ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, ఎస్ఓఎం అనిల్ గబాలే, సిఎంఓఎఐ ప్రతినిధి పొనగోటి శ్రీనివాస్, ఎస్ఇ రాజన్న, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ ప్రభుదాస , సంక్షేమాధికారి ఫోరోజ్ ఖాన్ తదితరులున్నారు.

# క్రీడాకారులను పోత్సహించేందుకే సిఎం కప్

...దొంతం అలివేలు సంజీవరెడ్డి

**చింతపల్లి,డిసెంబర్12,ప్రభాతవార్త:**

క్రీడాకారులను పోత్స హించేందుకే సిఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మైదానంలో గురువారం మండల సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈ ఆటల పోటీలను మండలంలోని ప్రతి పాఠశాలనుండి వచ్చిన విద్యార్థులకు పోటీలను నిర్వహించి గెలిచినవారిని జిల్లా స్థాయిలో జరగబోయే పోటీలు ఖోఖో , కబడ్డీ,వాలీబాల్,,అథ్లెటిక్స్, తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు ,ఆటల పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులకు భోజన సౌకర్యం



ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరుడ అంజయ్య, ఎంపిడివో సుజాత,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకట్రెడ్డి, పిడిలు చంద్రయ్య, తస్లీమ్, మాజి ఎంపిటిసి సదానందం,వివిద పాఠశాలల పిడిలు,పిఈటిలు,ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త

## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**మల్యాల, ప్రభాతవార్త**



మల్యాల మండలంలోని లంబాడి పెల్లి గ్రామంలో శ్రీ పద్మావతి సమతే ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ సేవ సమితి ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, గురువారం ఆలయంలో పుణ్యాహవాచనం, అష్టోత్తర శత కలశాభిషేకం, మహా శాంతి హోమం ,మహా పూర్ణాహుతి ,శయనాది వాసం,మూర్తి హోమం పూర్ణాహుతి మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మల్యాల మాజీ జెడ్పిటిసి కొండ పలకల రామ్ మోహన్ రావు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ తో పాటు పలువురు భక్తులు హాజరై శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, కార్యక్రమం లో నిర్వాహకులు మరాఠీ సత్తయ్య ఆలయ అర్చకులు పాల్గొన్నారు,

## సీపీఐ 100 వసంతాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలి

**కొండ మల్లె పల్లి ప్రభాత వార్త డిసెంబర్ 12**



సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చెన్నారం లో సీపీఐ గ్రామ శాఖ సమావేశం గ్రామ శాఖ కార్యదర్శి అడుపుల సత్యనారాయణ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామన సీపీఐ సభ్యత్వాల నమోదును ముమ్మరం చేయాలన్నారు. ప్రభుత్వం త్వరతగతిన ఎస్ ఎల్ బి సి, పెండ్లిపాకుల ప్రాజెక్ట్ , కిష్టరాయినిపల్లి ప్రాజెక్ట్ పనులను చేపట్టాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మోడీ ప్రభుత్వం కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు.లేబర్ కోడ్ లను 4 కుదించి కార్మికుల స్వేచ్ఛను హరించిందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. మోడీ కి అదాని పై ఉన్న ప్రేమ నిరుపేదలపై లేదన్నారు.డిసెంబర్ 30 న జరిగే బహిరంగ సభకు సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి,మండల కౌన్సిల్ మెంబర్ కల్లు చరణ్ రెడ్డి, వీరస్వామి ,ఇద్దయ్య, పరిపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

...ఎంపిడివో సుజాత

**చింతపల్లి,డిసెంబర్12,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచా యతీల సాధారణ ఎన్నికల పోలింగ్ స్టేషన్‌లపై అభ్యంతరాలకు సూచనలపై రాజకీయ పార్టీ నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో సుజాత మాట్లాడుతూ త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు వివిద పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.మండలంలో 33 గ్రామ పంచాయతీలకుగాను 270 పోలింగ్ స్టేషన్‌లు,41726 ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లో ఎటువంటి



అభ్యంతరాలు ఉన్న రాతపూర్వకంగా తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్, అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేత

**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం జిల్లా సహకార అధికారి, మండల ప్రత్యేక అధికారి మనోజ్ కుమార్ బహుమతులను అందజేశారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి ,ఎంపీ ఓ ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి జయ సింహ రావు, ఏఎస్ఐ రుద్ర కృష్ణకుమార్, తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ నాయకులు ఆనంద రెడ్డి, నేరెళ్లసతీష్ రెడ్డి ,శనిగరం తిరుపతి పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా గుండు పరమేష్ గౌడ్

**కట్టంగూర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరిల వీరాభిమాని, మండల కేంద్రానికి చెందిన గుండు పరమేష్ గౌడ్ ను నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమిస్తూ మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా గుండు పరమేష్ గౌడ్ మొదటి నుంచి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరిల అణుంగు శిష్యుడిగా ఉంటూ వారి వెంటే పయనించారు. కాగా పరమేష్ గౌడ్ కట్టంగూర్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ గా పనిచేశారు. ఈ సందర్భంగా గుండు పరమేష్ గౌడ్ మాట్లాడుతూ తనను నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీగా డైరెక్టర్ గా నియమించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారికి, మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పరమేశ్వర్ గౌడ్ వెల్లడించారు. గుండు పరమేష్ గౌడ్ నియామకం పై పలువురు ఆయన అభినందించారు. అదేవిధంగా మండలంలోని పరడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పుట్ట నరసింహారెడ్డిని పామన్ గుండ్ల గ్రామానికి చెందిన బండారు కృష్ణయ్యను మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గాని నియమించారు.

## ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో గురువారం అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించ బడుచున్న నిత్య అన్నదానం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆలయ ట్రస్టీలైన కొండూరు దుర్గ ప్రసాద్ చే కేక్ కట్ చేసి ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్య క్రమానికి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, సహకరించిన దాతలు బొమ్మల గుడి అభివృద్ధి దాతలు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. నిత్య అన్నదానానికి దాతలు సహకరించాలని ఆ విశ్వేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం దాతలు మహా అన్నదానం నిర్వహించారు.

## జాతిని జాగృతం చేస్తున్న పిల్లి సుధాకర్

..మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కాడేశంకర్



**చొప్పదండి ప్రభాతవార్త** జాతీయమాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లిసుధాకర్ జాతిని జాగృతం చేస్తూ మాలలలో ఐక్యతను తీసుకొని వస్తున్నారని కరీంనగర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కాడే శంకర్ అన్నారు ఈ మేరకు హైదరాబాదులో పిల్లి సుధాకర్ వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర చేసిన సందర్భంగా పిల్లి సుధాకర్ రమ్యశ్రీ దంపతులకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు పాదయాత్రల తో మా లాలలో ఎంతో చైతన్యం వచ్చిందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి కిలోమీటర్లు చేపట్టిన పాదయాత్రలో ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు ప్రభుత్వం వర్గీకరణను విరమించుకోవాలని సుప్రీంకోర్టు తీర్పును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి వెంకటేష్ చొప్పదండి మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎనిమిది నెలల సూడి గేదెలను ఇప్పించండి

-ఎస్సీ కార్పొరేషన్ ఎంపికైన లబ్ధిదారుల ఆవేదన

– హర్యానా రాష్ట్రంలో నిరసన

**చందుర్తి డిసెంబర్ 12 ప్రభాతవార్త :**

ఎస్సీ కార్పొరేషన్ లో పైలెట్ ప్రాజెక్టు కింద 202021 సంవత్సరంలో ఎంపికైన లబ్ధిదారులకు 8 నెలలు ఉన్న సూడి గేదెలను ఇప్పిస్తామని హర్యానా తీసుకెళ్లిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, పశువైద్యాధికారులు అక్కడ రెండు నెలల సూడి ఉన్న గేదెలను తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని చందుర్తి మండల విలేకరులతో గురువారం బాధితులు ఫోన్ లో మాట్లాడుతూ వాపోయారు. చందుర్తి మండలంకు చెందిన లబ్ధిదారులు మాట్లాడుతూ జిల్లాలో 24 మంది ఎస్సీ కార్పొరేషన్ లో పైలెట్ ప్రాజెక్టు కింద రెండు గేదెల స్కీములో అర్హత సాధించగా తమకు అధికారులు గేదెలను ఇప్పిస్తామని ఈనెల 8న హర్యానా రాష్ట్రంలోని రోహత జిల్లా ఖురానా డైరీ ఫామ్ కు 8 నెలల సుడి గేదెలను ఇప్పిస్తామని తీసుక వచ్చారన్నారు. డైరీ ఫామ్ కు వెళ్లిన తర్వాత 2 నెలల సూడి గేదెలను తీసుకోవాలని తమను అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. రెండు నెలల సూడి గేదె ను తీసుకోవడం ద్వారా దాదాపు ఏడు నెలల వరకు గేదెలను పోషించవలసి వస్తుందని, ఆర్థికంగా నష్టపోతమని పేర్కొన్నారు. ఎనిమిది నెలల సూడి గేదెని ఇప్పించడంతో నెలలోనే గేదె దూడకు జన్మనివ్వడంతో పాలు ఇస్తుందన్నారు. ఖురానా డైరీ ఫామ్ వారు మాట్లాడుతూ మీ



ప్రభుత్వం ఇచ్చే డబ్బులు 8 నెలల సూడిగేదను ఇవ్వడానికి సరిపోవని ఎక్కువ డబ్బులు ఇస్తే ఇస్తామని చెప్పారని లబ్ధిదారులు తెలిపారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు 8 నెలల సుడిగేదెలను ఇప్పించాలని లబ్ధిదారులు బత్తుల తిరుపతి, నేరెళ్ల బాబు, గసికంటి రాజు, దేవయ్య, కృష్ణ, గంగారం, రత్నాకర్, మైపాల్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుల పై దాడి సరికాదు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



జర్నలిస్టుల పై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం సరికాదని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ కు వేములవాడ ఎన్యుజెఐ ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ... వేములవాడ ఎన్యుజెఐ ప్రెస్ క్లబ్ సభ్యులు సినీ నటుడు మోహన్ బాబు యొక్క కుటుంబ కలహాలకు సంబంధించిన వార్తను కవరేజ్ చేయుటకు వెళ్లిన పాత్రికేయులపైన మోహన్ బాబు దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, పాత్రికేయులపైన దాడి చేయడం సరైంది కాదని, దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుపైన చట్ట పరంగా తగిన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు కోడం కనకయ్య, ఉపాధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, గున్నాల నరేష్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి మహేష్, సంయుక్త కార్యదర్శి చిలుక దేవదాస్, సహాయ కార్యదర్శి కోడం సురేష్, ప్రచార కార్యదర్శి చిలుక బాబు, తాటిపెల్లి నరసింహస్వామి, రామ్ కిషన్, సంతోష్, ప్రవీణ్, గణేష్, వేణు, రమేష్, సుల్తాన్, హరీష్, జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## రూ.2లక్షల బీమా చెక్ అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మర్తనపేటకు చెందిన కస్ప భాను ఇటీవల గుండెపోటుతో మరణించగా అతని భార్య కస్ప బాలవ్వకు కొనరావుపేట కెడిసిసి బ్యాంక్ మెనేజర్ రఘునాథ్ శర్మ 2లక్షల రూపాయల బీమా చెక్‌ను గురువారం అందజేశారు. బ్యాంక్ మెనేజర్ రఘునాథ్ శర్మ మాట్లాడుతూ కస్ప భాను కెడిసిసి బ్యాంక్‌లో అతని పేరు మీద ప్రధాన మంత్రి జీవన్ బీమా, ప్రధాన మంత్రి సురక్ష బీమా చేయించుకున్నాడని, గుండెపోటుతో భాను మృతి చెందగా బీమా కింద 2లక్షల రూపాయల చెక్ మంజూరు అయ్యిందని తెలిపారు. దీంతో అతని భార్యకు చెక్ అందజేసినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ బీమా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ సిబ్బంది నాగరాజు, ప్రకాష్ రావు, రాజు తదితరులున్నారు.

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

కొనరావుపేట, ప్రభాతవార్త.



కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు మేరుగు స్రవంతి అన్నారు. కొనరావుపేట మండలంలోని కొలనూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు స్రవంతి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, జీవితంలో విద్యార్థి దశ కీలకమైందని అన్నారు. రూ.10వేలు గోరుముద్దకు సంబంధించిన సామాన్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు మెరుగు స్రవంతి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ వీరబోయిన తిరుపతి, గోరుముద్ద సరుకుల దాత కాదాసు రాములు, ప్రధానోపాధ్యాయులు శ్రీపతి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడే మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రభాతవార్త ఎలిగేడు:

ప్రజా పాలన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడల్లో పాల్గొనే జట్లు తమ ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 10 గంటలకు పాఠశాలకు రావాలన్నారు.

## సిఎం కప్ క్రీడల ముగింపు

గొల్లపల్లి ,ప్రభాతవార్త :



విద్యార్థులు చదువుతో పాటు,క్రీడలలో రాణించాలని క్రీడల వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని ఎంపిడిఓ సామ రాంరెడ్డి అన్నారు.గురువారం గొల్లపల్లి లో సీఎం కప్ క్రీడల ముగింపు సందర్భంగా కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ లలో బాలురు,బాలికలు 12 మంది చొప్పున ఎన్నికయ్యారని,100 మీటర్ల నుండి 1500 మీటర్ల వరకు నిర్వహించిన పరుగు పందెం లో బాలురు,బాలికలు,లాంగ్ జంప్ లలో మొదటి,ద్వితీయ బహుమతులు గెలుపొందారన్నారు క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను ఏర్పాటు చేసిందని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పి ఇ టి లు,విద్యార్థులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## చందుర్తి ఎస్సైగా బొమ్మెనవేని అంజయ్య

చందుర్తి,ప్రభాతవార్త:



చందుర్తి ఎస్సైగా బొమ్మెనవేని అంజయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు, చందుర్తి ఎస్ఐగా పనిచేసిన శ్రీకాంత్ జిల్లా హెడ్ క్వార్టర్లకు బదిలీ కాగా రెండు మాసాల నుండి చందుర్తి పోలీస్ స్టేషన్ కు ఎస్ఐ లేకపోగా వేములవాడ టౌన్ లో పనిచేస్తున్న అంజయ్యను చందుర్తి ఎస్సైగా బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉత్తర్వులు జారీ చేయగా గురువారం బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఎస్సై అం జయ్య మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు, గుడుంబా, గంజాయి, అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందన్నారు, మండల ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా చందుర్తి పోలీస్ స్టేషన్ కు వచ్చి సంప్రదించాలన్నారు, మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ

-భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి,డిసెంబర్ 12: ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలోని గచ్చు బావి ఆవరణలో గురువారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, గూడెం గుట్ట గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమ చార్యులు ఆధ్వర్యంలో మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా చేపట్టారు. స్వామియే శరణమయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప స్వామి శరణమయ్యప్ప.. అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణలతో చందుర్తి మార్మోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు హాజరయ్యారు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు,నాయకులు పులి సత్యం గౌడ్, చిలక పెంటయ్య, గొట్టే ప్రభాకర్, మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, సిర్రం తిరుపతి, పొద్దుపొడుపు లింగారెడ్డి,డిష్ రాజు, షిరిడి మల్లేశం, లింగాల లింగయ్య,అంచచ శ్రీహరి రెడ్డి,బైరగొని రమేష్,బత్తుల కమలాకర్, నగేష్ లింగాల మల్లయ్య, సిఐ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు, భక్తులు పాల్గొని భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రజా ప్రతినిధులతోసమావేశం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రాజకీయ పార్టీల మండల స్థాయి నాయకులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలో 23 గ్రామపంచాయతీలలో గల 216 పోలింగ్ స్టేషన్ల యొక్క వివరములను తెలియజేశారు . ఏమైనా అభ్యంతరాలు ఉంటే శుక్రవారం రోజున ఫిర్యాదులను పరిశీ లించి ఈనెల 16న జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని 17న తుది జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెట్ల కిషన్, శ్రీరామ్ అంజయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోకమల్లారెడ్డి , బిఆర్ఎస్ నాయకులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి సిపిఐ మండల అధ్యక్షులు ఇరుగురాల భూమేశ్వర్ , బిజెపి పార్టీ నాయకులు కొత్తూరు బాబు , బి ఎస్ పి పార్టీ మండల నాయకులు నలువాల గంగాధర్ , కొత్తూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

- ఆర్జీ3 జి.యం.

రామగిరి ప్రభాతవార్త:

నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో, భద్రతతో విధులు నిర్వహించాలని రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని లో నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, ఎ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పిట్ సెక్రెటరిలు ఆర్.మనోహర్, ఎ.ఎల్లయ్య, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.






## కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్‌కు సన్మానం

మంథని రూరల్- ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డిని గురువారం గంగాపురి గ్రామానికి చెందిన రేవెల్లి కళ్యాణి శ్రీధర్ సన్మానించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డితో కలిసి ఆయన మెడికల్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు చొప్పకట్ల హన్మంతరావు, వికె రవి, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంకు సేకరించిన భూముల్లో పంట వేయవద్దు

ముత్తారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త.

గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంకు ముత్తారం మండలంలో సేకరించిన భూముల్లో ఆ భూములకు సంబంధించిన రైతులు ఇప్పటి నుంచి పంట వేయవద్దని ముత్తారం వ్యవసాయాధికారి అనూష సూచించారు. మండలంలోని ఓడేడు, ముత్తారం, కేశనపల్లి, అడవి శ్రీరాంపూర్, మైదంబండ, సర్వారం, పోతారం, లక్కారం గ్రామాల్లో రైతుల నుంచి జాతీయ రహదారి నిర్మాణంకు ఇప్పటికే భూమి సేకరించడం జరిగిందని, అయితే రహదారికి సంబంధించి పనులు ప్రారంభమైన నేపథ్యంలో సేకరించిన భూముల్లో ఆ భూములకు సంబంధించిన రైతులు ఎవరూ కూడా ఇక నుంచి పంట వేయవద్దని అన్నారు.

## సిఎం కప్ మండల స్థాయి పోటీలు

ముత్తారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని మైదానంలో మండల స్థాయి సిఎం కప్ పోటీలు గురువారం జరిగాయి. ఈ పోటీల్లో ముత్తారం, కేశనపల్లి, ఓడేడు, దరియాపూర్ గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, కోకో పోటీలను చేపట్టారు. వాలీబాల్ పోటీల్లో ముత్తారం జడ్పిహెచ్ఎస్ మొదటి స్థానం, కబడ్డీలో కేశనపల్లి, కోకోలో కేశనపల్లి, దరియాపూర్ మొదటి స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్, ఎంఈఓ ఓదెలు, ఇన్‌ఛార్జి హెడ్ మాస్టర్ సూర్య ప్రకాష్, పిడి వెంకటేష్, పిఈటి స్వప్న తదితరులున్నారు.

## ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిఎం డి.లలిత్ కుమార్ అధికారులకు సూచించారు. ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై అన్ని గనులు, డిపార్ట్‌మెంట్స్ ఉన్నతాధికారులతో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 23న రామగుండం ఆర్జీ 1 ఏరియాలోని స్థానిక జవహర్ లాల్ నెహ్రు క్రీడా మైదానంలో సింగరేణి దినోత్సవ వేడుకలు శాఖల వారిగా కేటాయించిన వాటిని అధికారులందరూ సమన్వయంతో నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఈ నెల 19న గృహ శోభ పోటీలు, వెల్ బేబీ షో పోటీలు, 20న దీపాలంకరణ పోటీలు, 21న ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విజేతలకు ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజిఎం గోపాల సింగ్, ఏజిఎం ఐఈడి ఆంజనేయులు, ఎసిఎంఓ కిరణ్ రాజ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ డిజిఎం ఆంజనేయ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, డిజిఎంలు కిరణ్ బాబు, ధనలక్ష్మి బాయి, డివైఎస్‌సి వర ప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంత రావు, అధికారులు శ్రీనివాస్, జితేందర్ సింగ్, కర్ణ, వీరారెడ్డి తదితరులున్నారు.

## ట్రెసా జిల్లా ప్రధాన కార్యదర్శిగా తహశీల్దార్ పి.సుమన్

ముత్తారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త.



తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముత్తారం తహశీల్దార్ పి.సుమన్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయనను ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది గురువారం శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఆర్ఐలు రాజబాబు, శ్రీధర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన సదస్సు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి రైతు వేదికలో గురువారం ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులకు, ఆసక్తి ఉన్న రైతులకు ప్రీ యునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈవో శ్రీదేవి, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ.... బోయినిపల్లి మండలంలో గత సంవత్సరం నుండి ఇప్పటి వరకూ సుమారు 256 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్నారని, 2025 వ సంవత్సరంలో సుమారు 160 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట దిగుబడి మొదలవుతుందని పేర్కొన్నారు. ఈ పంటపై అనేక రాయితీలు ఇవ్వబడుతున్నాయని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ఆసక్తి ఉన్న రైతులు ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ లేదా 1 - బి కాపీ జిరాక్స్, పాస్ సైజు ఫోటో 3, డిడి ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మాతా శిశు ఆసుపత్రిలో కరువైన గైనిక్ సిబ్బంది

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి క్రాంతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



కేంద్రప్రభుత్వ నిధులు దాదాపు రూ.7కోట్లతో నేషనల్ హెల్త్ మిషన్‌ద్వార మంథనిలో ఏర్పాటైన మతాశిశు ఆసుపత్రిలో గైనిక్ సిబ్బంది సరైనంత మంది లేకపోవటంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్ పేర్కొన్నారు. మంథని ప్రాంతంలో పేదప్రజలకు ప్రసూతీ సేవలు, చిన్నపిల్లలకు వైద్య సేవలు అందించటానికి ఏర్పాటు చేసిన మాతాశిశు ఆసుపత్రిలో వైద్య సేవలు అందించటానికి సరైన డాక్టర్లు లేకపోవటం విచారకరమన్నారు. ఈ విషయంపైన జిల్లా వైద్యాధికారి స్పందించి సరైన రీతిలో పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## దత్తాత్రేయ దేవాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు

మంథని - ప్రభాతవార్త

శ్రీ దత్తాత్రేయస్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం



మంత్రి శ్రీధర్‌బాబు మంథని పట్టణంలోని శ్రీదత్తాత్రేయ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దత్తాత్రేయుని ఆశీస్సులతో మంథని నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజల నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిల ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, శశిభూషణ్‌కాచేతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాముని ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి

-ఆలయ అధ్యక్షుడు,
ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్
మెట్ పల్లి, ప్రభాతవార్త:



కోదండ రాముని ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కోదండ రామాలయం అధ్యక్షుడు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని ఎస్ ఆర్ ఎస్ పి కోదండ రామాలయం అధ్యక్షుడిగా సంజయ్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీ కోదండ రాముని ఆలయ అభివృద్ధికి ఆలయ కార్యవర్గం అంతా కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. ప్రమాణ స్వీకారానికి ముందు స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించగా, పురోహితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హాజర వగా.. మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కౌన్సిలర్లు ఒజ్జెల బుచ్చిరెడ్డి, బంగారు కాళ్ళ కిశోర్, నాయకులు మహాజన్ నర్సింహులు, తోపారపు నాగయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొని నూతన కమిటీతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు ఆలయం అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు పాల్పడకుండా నిస్వార్థంగా సమిష్టిగా కృషి చేయాలని కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు...

## గో బ్యాక్ ఎండోమెంట్ అంటూ గ్రామస్తుల ధర్నా

మెట్ పల్లి, ప్రభాతవార్త :



మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయం ఎండోమెంట్ లో నుండి తొలగించాలని పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై గురువారం వెల్లుల్ల గ్రామస్తులు గోబ్యాక్ ఎండోమెంట్‌ అంటూ సుమారు గంట సేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ..గత 40 సంవత్సరాల నుండి ఎల్లమ్మ దేవాలయం ద్వారా వచ్చిన ఆదాయంతోనే ఆలయాన్ని, పరిసరాలను అభివృద్ధి చేశామని అన్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అభివృద్ధి చెందిన ఎల్లమ్మ దేవాలయాన్ని కొందరు వ్యక్తులు దోమ స్వార్థం కోసం ఫిర్యాదు చేశారని, వారి ఫిర్యాదు మేరకే,గ్రామస్తులెవరికి సమాచారం లేకుండా విచారణ జరిపి, ఎండోమెంట్ అధికారులు ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి కలపడం సరికాదని మండిపడ్డారు. ఎల్లమ్మ ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీన పరచుకోవడం వల్ల గ్రామంలో ఉపాధి పొందుతున్న కొందరి పొట్ట కొట్టిన వారవుతారని ,వెంటనే ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సీఐ నిరంజన్ రెడ్డి, డిఏఓ. వసంత లు రాస్తారోకో వద్దకు చేరుకొని,మీ సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో,వినతిపత్రం అందజేసి రాస్తారోకో విరమించారు.

## ఇసుక తవ్వకంలో బయట పడ్డ నరసింహా స్వామి విగ్రహం

ఎండపల్లి ,ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోటలో గల బస్టాండ్ కు దగ్గరగా ఎల్లమ్మ తల్లి దేవాలయానికి గేటు పిల్లర్ నిర్మాణం కోసం ఇసుకలో తవ్వుతున్న సమయం లో లక్ష్మి నర్సింహ్ స్వామి విగ్రహం బయట పడిందని గురువారం విస్తృతంగా ప్రచారం జరిగింది. దీంతో పరిసర గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలి వచ్చి పూజలు నిర్వహి స్తున్నారు. అయితే, ఇది తవ్వకాల్లో బయటపడిన విగ్రహం కాదని, ఉద్దేశపూర్వంగా ప్రతిష్ఠించి ఉంటారని పలువురు చర్చిం చుకుంటున్నారు. ఇది తెలుసుకున్న వార్త ప్రతినిధి గురువారం అక్కడికి వెళ్లి ఆరా తీయగా. స్థానికుల సమాచారం మేరకు గుల్లకోట ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం గంగ లో నుండి ఇసుకను తెప్పించడం జరిగింది, ఆ ఇసుకలోనే గంగలో నుండి విగ్రహం వచ్చి ఉంటుందని ,ఇప్పుడు ఆలయానికి ,గేటు నిర్మిస్తున్న క్రమంలో ఇసుకను తవ్వి తీసే క్రమంలో అందులో నుండి విగ్రహం బయట పడి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు,అమ్మవారి ఆలయానికి కి గేటు నిర్మిస్తున్న ఈ సమయంలో లక్ష్మినరసింహా స్వామి విగ్రహం బయట బయట పడిందని, పుకార్లు షికార్లు చేయడంతో తిలకించేందుకు జనం క్యూ కడుతున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయి

పెగడపల్లి, ప్రభాతవార్త:



క్రీడలు మానసిక వికాసాన్ని కల్పిస్తాయని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రవి కిరణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం సీఎం కప్ మండల స్థాయి పోటీల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా . ఎంపీడీవో, ఎస్సై మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని కల్పిస్తాయని, గెలుపు ఓటములు స్వీకరించాలన్నారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి మాదాడి సులోచన,ప్రధానోపాధ్యాయురాలు లలిత, పిడి రమేష్, కళ్యాణ్, నవీన్,కాంగ్రెస్ నాయకులు సంధి మల్లారెడ్డి, కదారి తిరుపతి, చెట్ల కిషన్, బిఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, సిపిఐ నాయకులు ఐరుగు రాల భూమేశ్వర్, క్రీడాకారులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొ న్నారు.

## పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించి

## ఔదార్యం చాటుకుంటున్న న్యాయవాది రమేష్

కోరుట్ల, ప్రభాతవార్త:



పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ ఆర్థిక సాయం అందిస్తూ ఔదార్యాన్ని చాటుకున్నారు. కోరుట్ల పట్టణానికి చెందిన పందిరి కృష్ణ కుమార్తె మేఘన వివాహానికి గురువారం ఆర్థిక సాయం అందించారు. వివాహ ఏర్పాట్లలో ఏమాత్రం లోటు లేకుండా ఘనంగా ఆడపడుచు పెళ్లి జరిపించేందుకు తన వంతు సాయాన్ని అందించారు. 2022లో కూడా పందిరి కృష్ణ ప్రథమ కుమార్తె భవాని వివాహానికి కూడా నూతన వస్త్రాలు, మంగళ సూత్రం, మట్టెలు, వంట సామాగ్రి అందించారు. కోరుట్ల మండలం అయిలాపూర్, చిన్నమెట్ పల్లి గ్రామాలకు చెందిన వివాహాలకు ఆర్థిక సాయం అందించారు. ఇలాగే మెట్ పల్లి అరపేట్ గ్రామానికి చెందిన అనాథ అమ్మాయి, అబ్బాయి వివాహానికి మంగళ సూత్రాలు, మట్టెలు, నూతన వస్త్రాలు, పేదింటి ఆడపడుచు పెళ్లి అంగరంగ వైభవంగా జరిపించేందుకు ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ తమకు తోచినంత సాయం చేసి పెళ్లి సామాగ్రితోపాటు పుస్తె, మట్టెలు, నూతన వస్త్రాలు అందించారు. పేదింటి అమ్మాయి పెళ్లికి అండగా నిలిచి గురువారం పుస్తే, మట్టెలు, నూతన వస్త్రాలు, దాదాపుగా 25వేల విలువైన సామాగ్రి పందిరి మేఘన తండ్రి కృష్ణకు అందించారు. పేదింటి యువతుల పెళ్ళిళ్ళ కోసం ఆర్థికంగా అండగా నిలుస్తున్న ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ ను పలువురు ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, ప్రముఖ వ్యాపారవేత్తలు పోతని ఆదిమల్లయ్య, సిరిపురం గణేష్, కుంట తిరుమల్, కల్లూర్, యూనీస్ రోడ్ గంగపుత్ర సంఘాల అధ్యక్షులు పెద్దబోయిని పండరి, దేశవేణి మోహన్, పల్లికొండ అంజయ్య, పల్లికొండ రవి, పందిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌గా నియామకం

-ధర్మారం మండల చైర్మన్ గా మామిడిశెట్టి శ్రీనివాస్

ధర్మారం ప్రభాతవార్త :



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన మామిడి శెట్టి శ్రీనివాస్ ను "సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్" ధర్మారం మండల చైర్మన్ గా నియమిస్తున్నట్లు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తెలంగాణా సారస్వత పరిషత్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలిపారు. పలు సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న సందర్భంగా అతనిని గౌరవిస్తూ సంస్థ మండల ప్రతినిధి చైర్మన్ గా నియామక పత్రంతో పాటు, ఐడి కార్డ్ పంపారు. ప్రస్తుతం శ్రీనివాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ గెస్ట్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తూ, మిగిత సమయంలో క్లబ్ సభ్యుల ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈమధ్య యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా, చెడు మార్గంలో వెళ్లకుండా యువతి, యువకులు, దివ్యాంగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా జాబ్ మేళాను నిర్వహించి యువతను ప్రోత్స హించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్ కు, సహకారం అందించిన పలు జిల్లాల మండలాల చైర్మన్ లకు, పెద్దలకు, ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంకు ఖాతాదారులకు అవగాహన

గొల్లపల్లి ,ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల బ్యాంకు ఖాతాదారులు డిజిటల్ లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఐశ్వర్య అన్నారు. గొల్లపల్లి మండలంలోని వెంగలాపూర్ గ్రామంలో బ్యాంకు ఖాతాదారులకు అవగాహన కలిగించారు ఈ సందర్భంగా ఏబిఎం మాట్లాడుతూ బ్యాంకు ఖాతా పొందిన ప్రతి ఒక్కరూ పిఎంజెబై బీమా సదుపాయం పొందాలని సూచించారు. ఖాతాదారులు అకాల మరణం సంభవిస్తే వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల బీమా సదుపాయం పొందవచ్చన్నారు. ఖాతాదారులకు బ్యాంక్ అధికారులమని ఫోన్ చేసి ఓటిపి, ఏటీఎం పిన్ నెంబర్ అడిగితే ఇవ్వవద్దని ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ను కేంద్ర ప్రభుత్వం తెలంగాణ బ్యాంకులో విలీనం చేయడం జరిగిందని ఈనెల 28 నుండి 31వ తేదీ వరకు డిజిటల్ లావాదేవీలు చేయడం సాధ్యపడదని కావున ఖాతాదారులు ముందే లావాదేవీలు పూర్తి చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బల బక్షుల కిషన్, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, గాయత్రి, రంగు లచ్చ గౌడ్, రాస మల్ల సురేష్ ,పంచాయతీ కార్యదర్శి విజయ్, రాజు, మగ్గిడి లక్ష్మీ పాల్గొన్నారు

## ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించిన షేక్ అఫ్జల్ మియా

బుగ్గారం ప్రభాతవార్త 11 డిసెంబర్ :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల ఎంపీడీవో గా ఎం శ్రీనివాస్ ఆకస్మిక మరణం కార ణంగా బుగ్గారం ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్న షేక్ అఫ్జల్ మియాకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా కలెక్టర్ అడిషనల్ గా పూర్తి బాధ్యతలు అప్పగించారు

# యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి ప్రభాతవార్త :



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ యమధర్మరాజు దేవాలయంలో గురువారం అర్చకులు అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు స్వామివారికి పురుష సూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం, ఆయుష్య హోమం తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# 14న కామన్ డైట్ లంచ్ కార్యక్రమానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- కామన్ డైట్ అమలుపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఈ నెల 14న కామన్ డైట్ లంచ్ కార్యక్రమానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని రెసిడెన్షియల్ పాఠశాలలు, కెజిబివి, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ అమలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డిసెంబర్ 14న ప్రభుత్వ ఆదేశాల మేరకు కామన్ మెనూ కార్యక్రమం లంచ్ ఉంటుందని, విద్యార్థులకు కామన్ డైట్ ప్లాన్ డిసెంబర్ 14 నుంచి అమలులోకి వస్తుందని అన్నారు. కామన్ డైట్ ప్లాన్‌పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించి లంచ్ కార్యక్రమం చేయాలని సూచించారు. డిసెంబర్ 14న ఉదయం 11గంటలకు విఐపి రెసిడెన్షియల్ పాఠశాలలకు చేరుకుంటారని, 11 నుంచి 12 గంటల వరు పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని, 12 నుంచి 12.30గంటల వరకు పిల్లలతో ఇంటరాక్షన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అనంతరం కామన్ డైట్ ప్లాన్ సంబంధించిన బ్యానర్ ముఖ్య అతిథిచే ఆవిష్కరించి ప్రసంగిస్తారని, అనంతరం 1గంటలకు ముఖ్య అతిథి పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులతోపాటు భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. కిచెన్, డైనింగ్ ఏరియాలను శుభ్రం చేయాలని, ఆ ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# వజ్రాయుధంలా పోలీసులకు వజ్ర వాహనం

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

పోలీసు వజ్రా వాహనం ప్రధానంగా తీవ్రమైన అల్లర్లు చోటు చేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని, వజ్రాయుధంలా పోలీసులకు వజ్రా వాహనం ఉపయోగపడుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. నూతన సాయుధ దళ (ఎఆర్) కానిస్టేబుళ్లకు కమిషనరేట్ హెడ్ కా ్వర్టర్స్‌లో ఎఆర్ పోలీసు విధులలో భాగంగా అల్లర్ల సమయంలో ఉపయోగించే పోలీసు వజ్రా వాహనం గురించి అవగాహన కల్పించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అల్లర్లు జరిగే సమయంలో స్మోక్, స్టన్ గ్రైనేడ్ (భారీ శబ్దంతో కూడిన) సెల్స ఏ విధంగా ఫైర్ చేయాలని స్వయంగా ఫైర్ చేసి వివరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ శాంతి భద్రతల విధుల్లో ఉన్న పోలీసుల భద్రత దృష్ట్యా ఈ వాహనానికి చుట్టూ, ఇనుప జల్లెడ ఉంటుందని తెలిపారు. అంతేగాకుండా ఎక్కువగా ఘర్షణలు చోటు చేసుకున్న సమయంలో పోలీసులు అల్లర్లను కట్టడి చేసేందుకు ఈ వాహనంలో 12 మంది సిబ్బంది సైతం ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్‌సి.రాజు, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

మెట్ పల్లి/ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం మండలంలోని వేంపేట,ఎర్దడి గ్రామాల్లో గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పలు వార్డులలో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సిబ్బందికి సూచిం చారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. అలాగే జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తామని తెలిపారు. అనం తరం ఎర్దడి గ్రామంలో లబ్ధి దారులు యొక్క వివరాలను, యాప్ ద్వారా పొందు పరుస్తున్న వివరాల నమోదు, ల్యాండ్ డాక్యుమెంట్లను, ప్లాటును కలెక్టర్ దగ్గరుండి స్వయంగా పరిశీలించి, వివరాలను నమోదు చేయించారు. కలెక్టర్ వెంట, హౌసింగ్ ఇఇ రాజేశ్వర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై అఖిలపక్ష నేతలతో ఆర్డీఓ సమీక్ష

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

గురువారం వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వేములవాడ నియోజకవర్గం అఖిలపక్ష రాజకీయ పార్టీల నేతలతో కలిసి వేములవాడ ఆర్డీఓ ఎస్. రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించి, ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్, స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమం పై నియోజకవర్గం స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు ఈనెల 9 న ముగిసిందని, ఇప్పటి వరకు ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా పట్టభద్రులు, టీచర్స్ నమోదు చేసుకున్న వారి ఓటరు జాబితా డిసెంబర్ 30 న ప్రకటించబడునని ఆర్డీఓ తెలిపారు. అలాగే స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు తుది జాబితా జనవరి 6 న ప్రకటించడం జరుగుతుందన్నారు. మళ్ళీ జనవరి 6 వ తేది తదుపరి స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమము జరుగునని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వి. నిత్యానంద రావు (కాంగ్రెస్), పోలాస నరేందర్ (బిఆర్ఎస్), పిస్నింటి హన్మాండ్లు (బిజెపి), సిహెచ్. రామస్వామి గౌడ్ (టిడిపి) పార్టీల నేతలతో పాటుగా వేములవాడ ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ లు పాల్గొన్నారు.



## జూలపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి

జూలపల్లి,ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని జూలపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్. తో కలిసి సందర్శించారు.పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు,ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది.పోలీస్ స్టేషన్ రికార్డ్స్,పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు అని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు,ఈ ప్రాంతంలో ఉన్న మావోయిస్టుల, కుటుంబ సభ్యుల వివరాలు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని వివరాలు ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు.ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా వచ్చిన పోలీసు కానిస్టేబుల్ లను తక్కువ ఫోర్స్ ఉన్న పోలీస్ స్టేషన్ లకు పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి లా అండ్ ఆర్డర్, పొలిటికల్ సమస్యలు లేవు, నేరాలు కూడా గతం లో కంటే తగ్గడం జరిగింది అన్నారు.రాబోయే ఎన్నికల సంబందించి ఎస్ఐ, సిబ్బంది గ్రామాలను సందర్శించి సమస్యాత్మక గ్రామాలు,ట్రబుల్ మంగర్స్ గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు,పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది.అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ నరేష్ ఉన్నారు.

## చిల్లపల్లి మహిళాగ్రూపు సభ్యులను అభినందించిన మంత్రి

మంథని - ప్రభాతవార్త



జాతీయస్తాయిలో మండలంలోని చిల్లపల్లి గ్రామపంచాయితీ వుమన్ ఫ్రెండ్లీ పంచాయత్ అవా ర్డుకు ఎంపికై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న చిల్లపల్లి గ్రామ మహిళా గ్రూపుసభ్యులను గురువారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అభినందించారు. కేంద్ర ప్రకటంచిన జాతీయస్థాయి పంచాయితీ అవార్డు 2024గాను మండలంలోని చిల్లపల్లి గ్రామం ఎంపికైంది దీన్‌దయాళ్ పంచాయత్ సాత్ వికాస్ పురస్కార్ కేటగిరిలో వుమన్ ఫ్రెండీ ్ల పంచాయత్ అవార్డును దక్కించుకుంది. ఈ అవార్డు రావటానికి కృషిచేసిన స్థానిక మహిళా గ్రూపు సభ్యులను ఎపిఎం పద్మను మంత్రి శ్రీధర్‌బాబు అబినందించారు. ఈ సందర్బగా మంత్రి మహిళా గ్రూపు సభ్యులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.